www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 67 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | FRIDAY, 20 JUNE 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

## మెట్రో రెండోదశకు అనుమతించండి

**హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం**

**76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం**

**కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి**

**బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు**



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ. 24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ...(మిగతా 4లో)

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

- పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు
- కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ ...(మిగతా 4లో)

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

**ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు**

**21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు**

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు.

## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

**విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి**

**పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య**




**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి ...(మిగతా 4లో)

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

**మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్**



**వాషింగ్టన్, ప్రజాదర్బార్ :**

భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకు వచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణు యుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పని చేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. ...(మిగతా 4లో)

## నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

**రైతులకు మంత్రి తుమ్మల సూచన**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన ...(మిగతా 4లో)

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

**దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా**

**బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా**

**సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా

**సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా**

**కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది**

**ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు**

**అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం**

**సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
FRIDAY, 20 JUNE 2025

# వర్షాల్లో కూలిన వంతెనకు జీవం

**వీర్లపల్లి శంకర్ సొంత నిధులతో వంతెన మరమ్మత్తులు**

**ప్రజల నుంచి కృతజ్ఞతల వెల్లువ**

**తక్షణ స్పందనతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విశ్వాసం నిలబెట్టుకున్నారు**



**కొందుర్గు, జూన్ 19 (ప్రజాదర్బార్):-**

రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలోని ఉత్తరాస్‌పల్లి – టేకులపల్లి మధ్య ప్రధాన రహదారిపై ఉన్న వంతెన వర్షాల ధాటికి పూర్తిగా దెబ్బతిని, టేకులపల్లి గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, మహిళలు రవాణా కష్టాలతో బాగా నలిగిపోతున్నారు. ఎండలు, వానలు తేడా లేకుండా ఈ వంతెనపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి, పహిల్వాన్, మల్లేష్ గారలు ఈ విషయాన్ని శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను తక్షణమే పరిగణలోకి తీసుకున్న శంకర్, ఇప్పటికే వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలో నూతన బ్రిడ్జ్ నిర్మాణం ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు.

**ప్రభుత్వంపై వేచి ఉండకుండా, సొంత నిధులతో శాశ్వత పరిష్కారానికి శ్రీకారం!**

అయితే గ్రామ ప్రజల రవాణా ఇబ్బందులు తీరాలన్న ఆలోచనతో తాత్కాలికంగా ఆ వంతెన మరమ్మతులకు స్వయంగా తన సొంత నిధులను వినియోగించేందుకు ముందుకొచ్చిన శంకర్ నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు తాత్కాలిక మరమ్మత్తులు పూర్తి చేయబడినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా టేకులపల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. ఒక మాట అంటే మాట నిలబెట్టుకునే నాయకుడు శంకరన్న. ప్రజల కష్టాలను ఆలస్యించకుండా పరిష్కరించిన ఆయనకు కృతజ్ఞతలు. ప్రభుత్వ నిధులపై ఆలస్యం జరగకుండా, తాను స్వయంగా నిధులు వెచ్చించి సమస్యను పరిష్కరించడం మా గ్రామానికి దీవెన అని చెప్పారు.

**-పాలకులైన నాయకుల్లో ఇటువంటి ప్రజా సేవా దృక్పథం అరుదు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు కోపూరు పురుషోత్తం రెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, శశిధర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు శేఖర్, ప్రభాకర్ రెడ్డి, శివకుమార్, అయ్యప్ప తదితరులు మాట్లాడారు. ముందు ప్రజల సమస్యలు, తరువాతే రాజకీయాలన్నది శంకర్ నమ్మకం. ఆయన వంటి నాయకుడు మళ్ళీ మారు తరానికి ఆదర్శం అని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్బంగా గ్రామ ప్రజలు, రైతులు, విద్యార్థులు శంకర్ ని పాదయాత్రగా వెళ్లి అభినందించారు. రాబోయే రోజుల్లో శంకరన్నకు గ్రామస్థాయిలో పూర్తిస్థాయి మద్దతు ఉండబోతోందని స్థానికులు స్పష్టం చేశారు.

# మర్పల్లి ఎస్.ఐ.గా ఎం ఏ. గఫార్ బాధ్యతలు స్వీకరణ



**మర్పల్లి జూన్ 19. ప్రజా దర్బార్.**

వికారాబాద్ జిల్లా మర్పల్లి పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. గా బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాదర్బార్ తో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రజలు పోలీసులతో సహకరించి మండలంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రవర్తించాలని ఆయన సూచించారు. ఇంతకుముందు వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహించి మర్పల్లికి బదిలీపై వచ్చినట్లు వారు తెలిపారు. గతంలో మర్పల్లి ఎస్ఐ గా పనిచేసిన సురేష్ వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ అయ్యారు.

# విద్యుత్ ఘాతంతో దుక్కిద్దుల మృతి



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 19.**

భూపాలపల్లి మండలం శ్యాంనగర్ లో ఇంచర్ల కోటి అనే రైతుకి చెందిన నాలుగు దుక్కిటెడ్లు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాయి. వివరాల ప్రకారం గ్రామ శివారులో మేత కోసం వెళ్లగా తెగిపడిన 33/11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఒకసారి గా రైతుకు చెందిన నాలుగు దుక్కిటె ద్దులు మృత్యువాత పడడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని తనకు ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలని రైతు కన్నీరుమున్నీరు.

# నాడు ఆటోవాలా నేడు కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక

**సామాన్య కార్యకర్తకే పదవి దక్కిందని సోషల్ మీడియాలో హల్చల్**

**ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ పేదోడికి న్యాయం జరిగిందన్న సర్వత్ర హర్షాతిరేకాలు**

**పంతం లెక్కించుకున్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి**



**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 19(ప్రజా దర్బార్):**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో సాధారణ జీవితం గడుపుతూ ఆటో నడుపుతూ సామాన్య జీవితం కొనసాగిస్తున్న గోనేకర్ కళ్యాణ్ కి కుబేర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆయనకు అవకాశం లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదోడి మరియు ప్రజా ప్రభుత్వమని కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంతో మళ్లీ ఒకసారి నిరూపణ అయింది. మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రమాణస్వీకారం అయిన తరువాత మార్కెట్ కమిటీ చైర్మన్ గారి సొంత ఆటోలో ప్రజల మనిషి, నిరాడంబరుడు మన మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి డైరెక్టర్ల బృందంతో కలిసి శ్రీ విఠళేశ్వర దేవాలయానికి వెళ్లి భగవంతుని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్గా గోనేకర్ కళ్యాణ్ గారిని నియమించినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి,మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి మరియు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గారికి మరియు మరియు ముధోల్ మాజీ



శాసనసభ్యులు శ్రీ జి విఠల్ రెడ్డి గారికి, నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ హరి రావు గారికి, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ గారికి, మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాల చారి గారికి , ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుబీర్ మండల ప్రజలు.



# దొంగిలించబడిన బైక్ రికవరీ

**హెడ్ కానిస్టేబుల్ రవి అప్రమత్తతకు ప్రశంసలు**



**ప్రజాధర్బార్(వరంగల్ క్రైమ్) జూన్ 19:**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రవి అప్రమత్తతతో దొంగిలించబడిన ద్విచక్ర వాహనం తిరిగి పట్టుబడింది. ఈ సంఘటన పోచమ్మ మైదాన్‌లో జరిగిన సాధారణ వాహన తనిఖీల సమయంలో చోటుచేసుకుంది. 18 తేదీ బుధవారం రోజున పోచమ్మ మైదాన్ వద్ద వాహనాల తనిఖీ జరుగుతుండగా ఓ వ్యక్తి తన బైక్‌ను కొంత దూరంలో వదిలిపెట్టి పారిపోవడం ట్రాఫిక్ పోలీసుల దృష్టికి వచ్చింది. హెడ్ కానిస్టేబుల్ రవి వెంటనే ఆ బైక్ వద్దకు వెళ్లి పరిశీలించగా అది టీ ఎస్ 03-ఇ యూ -4074 నంబర్‌తో ఉన్న ఫ్యాషన్ ప్లస్ బైక్ అని తేలింది. ఆ ద్విచక్ర వాహనాన్ని వెంటనే వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనం వివరాలు పరిశీలించగా అది హనుమకొండలోని సమ్మయ్య నగర్‌కు చెందిన వైనాల రమేష్‌కు చెందినదని తెలిసింది. రమేష్‌ను సంప్రదించగా తన బైక్ మే 28, 2025న రాత్రి సమయంలో తన ఇంటి ముందు నుండి దొంగిలించబడిందని తెలిపారు. ఈ దొంగతనంపై హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ (నెం. 294/2025 %ఖ/ూ% 303(2) బీ ఎన్ ఎస్) నమోదైందని కూడా ఆయన ధృవీకరించారు. హెడ్ కానిస్టేబుల్ రవి రమేష్‌కు తన బైక్ దొరికిందని, అది తమ పోలీస్ స్టేషన్‌లో ఉందని తెలిపారు. అనంతరం వాహన యజమాని సమక్షంలో ఆ ద్విచక్ర వాహనాన్ని అధికారికంగా హనుమకొండ పోలీసులకు అప్పగించారు. దొంగిలించబడిన ద్విచక్ర వాహనాన్ని తిరిగి పట్టుకోవడంలో హెడ్ కానిస్టేబుల్ రవి చూపిన చురుకైన పాత్రకు వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అభినందనలు తెలిపారు. రవి అప్రమత్తత వల్ల యజమానికి ఎంతో ఊరట లభించింది.

# "బీసీల ఐక్యతే రాజ్యాధికారానికి మార్గం"

**"ఒక్కొక్క బీసీ ఓ సైనికుడి లాగా ముందుకు రావాలి"**

**కొందుర్గు మండల మహిళా కమిటీ అధ్యక్షులు అనిత దిశానిర్దేశం**

**పిచ్చకుంట్ల లక్ష్మికి విశ్వనాథ్ పూర్ గ్రామ మహిళా బీసీ కమిటీ పగ్గాలు**

**ప్రజాప్రతినిధుల సాన్నిహిత్యంలో కార్యక్రమం**



**కొందుర్గు జూన్ 19(ప్రజాదర్బార్):-**

బీసీల హక్కుల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలో కమిటీల ఏర్పాటు కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో, కొందుర్గు మండలంలోని విశ్వనాథ్ పూర్ గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు వీరపురం అనిత శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా ప్రముఖ నాయకులు మేకల వెంకటేష్ ముదిరాజ్, షాద్‌నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి హాజరై మాట్లాడుతూ, బీసీలు సమాజంలోని అన్ని రంగాల్లో పోరాటం చేస్తున్నప్పటికీ, ఇంకా ఎన్నో అన్యాయాలకు గురవుతున్నారు. బీసీల శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలబడాలి. అందుకే జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన కమిటీలను ఏర్పరిచే ప్రక్రియ సాగుతోంది అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి: అధ్యక్షురాలిగా: పిచ్చకుంట్ల లక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా: ఆకుల రాణి, ప్రధాన కార్యదర్శిగా: పుట్టపాటి శ్యామల, కార్యదర్శులుగా: చిలుక మర్రి లక్ష్మమ్మ, కోశాధికారిగా: పలమూరు పల్లవి అతిథులు నూతనంగా ఎన్నికైన మహిళా బీసీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నందిగామ మండల బీసీ సేన ఉపాధ్యక్షులు నర్సింలు, మహిళా సభ్యులు, గ్రామస్థాయి నాయకులు, బీసీ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి స్థాయిలో అమలుచేసి, చట్టసభల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి. రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మహిళలు నాయకత్వ బాధ్యతలు స్వీకరించడం సానుకూల పరిణామం అన్నారు. ఈ సందర్భంగా మహిళా బీసీ నేతృత్వానికి కొత్త జోష్ వచ్చింది. గ్రామస్థాయిలోనూ ప్రజా సమస్యలపై పోరాటాలు ముమ్మరంగా కొనసాగించాలని కమిటీ సభ్యులు సంకల్పించారు.



# యుఎవి టెక్నాలజీలను ఆవిష్కరించిన రఘువంశీ ఏరోస్పేస్ గ్రూప్

**హైదరాబాద్, జూన్ 19 (ప్రజా దర్బార్) :**

భారతీయ విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయిని అధిగమించేలా హైదరాబాద్‌కు చెందిన విడిభాగాల తయారీలో అగ్రగామిగా ఉన్న రఘువంశీ ఏరోస్పేస్ గ్రూప్ తన డిఫెన్స్, ప్రొపల్షన్ టెక్నాలజీలను 55 వ అంతర్జాతీయ ప్యారిస్ ఎయిర్ షోలో ఆవిష్కరించిందని ఆ సంస్థ ఎండీ వంశీ వికాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వదేశీ మైక్రోటర్బో ఇంజన్ల నుంచి అత్యధిక పనితీరు కనబరిచే కమికేజ్ డ్రోన్ల వరకు కంపెనీ అంతర్జాతీయ విస్తరణ వ్యూహం, రక్షణ రంగంలో భారతదేశ స్వయం సమృద్ధి సామర్థ్యాలకు నిదర్శనంగా ఉన్నాయన్నారు.

# సంపాదకీయం

## బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్లీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమిషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యయహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

# ఘనంగా AICC అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం

## శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయ 33వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 18 (గాండీవం) :**

జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలోగల శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న 33వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు.







**హుజురాబాద్ /ఇల్లందకుంట ప్రతినిధి, జూన్ 19( ప్రజా దర్బార్):**

ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలోశ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు అర్చనలు అభిషేకం చేయించడం జరిగింది తర్వాత మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాయ్ బరేలి ఎంపి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేస్తూ వారి హక్కులను మరియు వారి స్వేచ్ఛ కోసం దేశంలోని సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి భారత్ జోడో న్యాయ యాత్ర లో భాగంగా దేశం మొత్తం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను స్వయంగా తానే విని వాటి పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడు కాంగ్రెస్ పార్టీ కీర్తిని ముందుకు తీసుకువెళ్లి పార్టీకి మరియు దేశానికి ఎనలేని సేవలు చేస్తున్నాడు రానున్న కాలంలో రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా మనం చూడబోతున్నామని తెలియజేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మరియు కచ్చితంగా వారు ప్రధాని అయ్యి భారతదేశానికి మరెన్నో సేవలు చేయాలని పెద్ది కుమార్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగ్లీ రామారావు కనుమల సంపత్ గూడెపు సారంగపాణి కనుమల్ల రామకృష్ణ వంగ రామకృష్ణ మారేపల్లి ప్రశాంత్ గంగారం మహేష్ గూడెపు ఓదెలు దేవస్థానం ధర్మకర్తలు మూడెత్తుల మల్లేష్ గొడిశాల పరమేశ్వర్ ఎడ్ల కిషన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు మేడద తిరుపతిరెడ్డి గోరుకుంట్ల స్వామి మరి వీరారెడ్డి భోగం సాయిరాం బండి మల్లయ్య మిట్ట మోహన్ రెడ్డి మూడెడ్ల రమేష్ తోడేటి కిషన్ కొండాల్ రెడ్డి బుర్ర రమేష్ రావుల రాజబాబు ఆరే రమేష్ రెడ్డి జక్కు కుమారస్వామి తాడెం దిలీప్ మారేపల్లి రమేష్ మారేపల్లి వంశీ పెద్ది అభిలాష్ గంధం రవీందర్ మంకు ఐలయ్య రెడ్డి సారంగం డిష్ రాజు గట్టి శేఖర్ ఉప్పుల ఆయిల్ రెడ్డి ఉప్పుల మల్లారెడ్డి దాసరి తిరుపతిరెడ్డి లింగారావు వేముల ప్రవీణ్ బుద్దార్థి ప్రశాంత్ జిల్లెల్ల జలంధర్ రెడ్డి సరిగుమ్మల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల ఆధ్వర్యంలో

# ఘనంగా ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు

**హుజరాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, జూన్ 19 (ప్రజా దర్బార్ )**

యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, జమ్మికుంట పట్టణ మరియు మండల యూత్ కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచి, ఆ తదుపరి ఎఐసిసి అధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని వహించారన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు 3500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి, అదే విధంగా న్యాయ యాత్ర ద్వారా పేద అట్టడుగు మరియు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, పింగిలి చైతన్య రమేష్, అసెంబ్లీ కార్యదర్శి పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, పైడిపల్లి వెంకటేష్, నాయకులు జావిద్, సూర్య రెడ్డి, ఇల్లందుల శివ, బండి పవన్, అష్రఫ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల కొరకే రెవెన్యూ సదస్సులు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్19(ప్రజాదర్బార్)**

భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామం, వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్రే పల్లి లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? డి ఎస్ పెండ్డింగ్ ఉందా, మీ సేవలో దరకాస్తు చేశారా , వెరిఫై చేసారా, మీకు ఏ సమస్యలు ఉన్న రైతు సదస్సు లో దరకాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో తప్పని సరిగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే విధంగా తెలియజేయాలని అన్నారు. రైతు సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే రైతులతో సామరస్యంగా వ్యవహరిస్తూ వారి యొక్క సమస్యలను పూర్తిగా విని దరకస్తులను స్వీకరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, రెవెన్యూ డివిజినల్ అధికారి వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") తరపున ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతున్నది ఏమిటంటే, నా క్లయింట్ వద్ద శ్రీ ప్రవీణ్ కుమార్ కేశవ సెక్యూరిటీ ద్వారా డిపాజిట్ చేసిన వారి స్థిరాస్తి ("షెడ్యూల్"లో మరింత ప్రత్యేకంగా వివరించబడింది) కి సంబంధించి డిపాజిట్ చేసిన ఒరిజినల్ టైటిల్ డీడ్ మరియు ఇతర సంబంధిత పత్రాలు (ఇకపై సమిష్టిగా "డాక్యుమెంట్లు"గా సూచించడం జరుగుతుంది) నా క్లయింట్ కస్టడీలో కనిపించకుండా పోయాయి.

(1) శ్రీ ప్రవీణ్ కుమార్ కేశవ పేరుతో జూలై 26, 2007 తేదీ నాటి ఒరిజినల్ సేల్ డీడ్ సేల్ నం. 9740/2007, తెలంగాణ, రంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ వద్ద సక్రమంగా రిజిస్టర్ చేయబడింది. (2) శ్రీ ఎం. శ్రీకాంత్ & శ్రీమతి కంచెర్ల సుధారాణి పేరిట జనవరి 05, 2005 తేదీ నాటి ఒరిజినల్ సేల్ డీడ్ సేల్ నెం. 166/2005 తెలంగాణ సబ్ రిజిస్ట్రార్ రంగారెడ్డి వద్ద సక్రమంగా రిజిస్టర్ చేయబడింది. (3) జూన్ 21, 2024 నాటి ఒరిజినల్ ఎన్ కంబరెన్స్ స్టేట్మెంట్ నెం.159343486 శ్రీ ప్రవీణ్ కుమార్ పేరిట ఉంది.

పైన పేర్కొన్న పత్రాలను కలిగి ఉన్న ఎవరైనా వ్యక్తి(లు) మరియు/లేదా పత్రాలు ఎక్కడ ఉన్నాయో తెలిసిన ఎవరైనా వ్యక్తి(లు), దిగువ సంతకం చేసిన వారికి వెంటనే దాని గురించి తెలియజేయమని ఇందుమూలంగా అభ్యర్థించబడుతోంది.

ప్రజలు ఈ పత్రాలతో ఎలాంటి లావాదేవీలు జరపకూడదనీ మరియు పేర్కొన్న పత్రాలను స్వీకరించే లేదా నిర్వహించే ఏ వ్యక్తి అయినా వారి స్వంత రిస్కు మరియు బాధ్యత (క్రిమినల్ లయబిలిటీతో సహా) మీద అలా చేయవలసి ఉంటుందనీ మరియు అటువంటి అనధికార లావాదేవీ కారణంగా అటువంటి వ్యక్తి(లు) కలిగి ఉన్న ఏదైనా నష్టానికి నా క్లయింట్ ఏ విధంగానూ బాధ్యత వహించరనీ హెచ్చరించడం జరుగుతోంది. ఈ తేదీ నుండి 15 రోజులలోపు ఎటువంటి సమాచారం అందకపోతే, నా క్లయింట్ పత్రాల యొక్క సముచితంగా ధృవీకరించబడిన కాపీలను జారీ చేయడానికి సంబంధిత అధికారులకు దరఖాస్తు చేయడంతో సహా అటువంటి చర్య తీసుకోవడానికి ముందుకు వెళతారు.

**షెడ్యూల్**

ఇది అపర్ణ ఆర్కిడ్స్, ఆదిత్య సన్షైన్ కొండాపూర్, ఇజ్జత్నగర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ 500084 లోని 325.22 చదరపు గజాలు లేదా 271.93 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నంబర్ 55, సర్వే నెంబర్లు 1 నుండి 4, 9(P), 15 మరియు 16 వరకు ఉంది.

స్థలం: హైదరాబాద్.
తేదీ: 20 జూన్, 2025

సచిన్ కాంబ్లే న్యాయవాది
చిరునామా: 101, 1వ అంతస్తు, మానస్ బిల్డింగ్, ఖార్కర్ అలీ, థానే (పశ్చిమ) – 400 601.
మొబైల్: 9833503652.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
FRIDAY, 20 JUNE 2025

మొదటి పేజీ తరువాయి

## నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడుదల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

## మెట్రో రెండోదశకు అనుమతించండి

ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలాలతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷-లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

### రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
### 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపూ భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇక, ఇప్పటి వరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటి వరకు రైతు భరోసా పథకం ద్వారా లబి&ధ పొందారు. వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

## జూన్ 21న పటాన్ చెరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### మైత్రి మైదానంలో భారీ ఏర్పాట్లు







**పటాన్ చెరు, జూన్ 19, (ప్రజాదర్బార్):**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో భారీ స్థాయిలో యోగా దినోత్సవం వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో.. వివిధ శాఖల అధికారులు, యోగ నిర్వహణ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మైత్రి మైదానంలో యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ అనే పదం పరమాత్మతో మనస్సు యొక్క అనుసంధానం ఫలితంగా పరిపూర్ణమైన సమస్థితిని లేదా మానసిక సమతుల్యతను సూచిస్తుందని తెలిపారు. యోగ దినోత్సవం లో ప్రతి ఒక్కరి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రైతు భరోసా అందించాలి..!

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేసిన నాయకులు
### పది రోజులలో రైతులకు రైతు భరోసా అందించాలి
### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)



**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, జూన్ 19:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చివరి మూడు, నాలుగు రోజులుగా వానకాలం సీజన్ పంటలకై రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం అందించడం ప్రారంభించింది. కానీ రంగారెడ్డి చాలా మండలాల్లో, చాలామంది రైతులకు రైతు భరోసా పథకం ద్వారా అందించే పంట పెట్టుబడి సాయం అందలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్ మెట్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, బాలాపూర్, మహేశ్వరం, శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట, శేరిలింగంపల్లి మండలాల్లోని 48,184 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్న 36,220 మంది రైతులకు రైతు భరోసా నిధులు జమ కాలేదని తెలిపారు. తాము కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతులమేనని, వ్యవసాయం చేస్తూనే ఉన్నామని, అందువల్ల తమకు కూడా పెట్టుబడి సహాయం అందాలని వారు తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరపున విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వచ్చే 10 రోజుల్లో ఆయా మండలాలకు చెందిన రైతులకు కూడా రైతు భరోసా అందించాలనీ, లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల తరపున భారీ స్థాయిలో ఉద్యమానికి దిగుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యాచారం మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జర్కోని రాజు, విద్యార్థి విభాగం నాయకులు నిట్టు జగదీష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ప్రభుత్వం అండగా తెలుస్తుంది

### దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే







**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 19**

దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు అలింకో సంస్థ సహాయంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణి శిభిరాన్ని జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని దివ్యాంగులకు అద్భుతమైన తెలివి తేటలు, ప్రతిభా పాఠవాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడతామని అన్నారు. జైపాల్ రెడ్డి దివ్యాన్ గుడు అయినప్పటికి సుదీర్ఘ కాలం పాటు రాజకీయ నాయకుడుగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. లోకల్ బాడి ఎన్నికల్లో సైతం దివ్యాంగుల ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. అలింకో సంస్థ ద్వారా జిల్లా వ్యాప్తంగా 204 భూపాలపల్లి నియోజక వర్గంలో 154 దివ్యాంగులకు 21 రకాల వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరుగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా జిల్లాలో 8640 మంది 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికలను గుర్తించి వారిని రక్త హీనత నుండి కాపాడడి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసేందుకు పల్లి పట్టీలు, మిల్లెట్ పట్టీలు, నెలకు రెండుసార్లు అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణ భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు.

మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దివ్యాన్గులకు ఉప కరణాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డిడబ్ల్యూఓ మల్లేశ్వరి, అలింకో ప్రోస్టేటిక్ అండ్ ఆర్థోటిస్ట్ రష్మీ రాజన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.



**పత్రికా ప్రకటన**

కోన్నవారు:- మూడవత్ దేవేందర్ తండ్రి పుల్యా, వయస్సు:31, ఆధార్ నంబర్: 9429 4637 3425, నివాసం:- 4-50/1 రామానుజపూర్ తండ, వెంకటాపూర్, మొయినాబాద్, శంషాబాద్ 501 504 తెలంగాణ. సర్వే నంబర్లు 504/రు/1/1/1 0.07 మరియు 103/రూ/1/1/1/1,0.04, మరియు 503 ఊ/1/1/1,0.03 మొత్తం విస్తీర్ణం 14 గుంటలు విస్తీర్ణం, పాస్ బుక్ నంబర్ :- T05060201151, ఖాతా నంబర్ :- 60680లో ఉన్న భూమిని కొనుగోలు చేయడానికి అంగీకరించారని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతుంది. భూమి శివారు రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం చౌలపల్లి గ్రామ శివారులో కలదు. సరిహద్దులు:- ఉత్తరం: ఇతరుల భూమి పి.హుణ్య,దక్షిణం: ఇతరుల భూమి లక్ష్మణ్ , తూర్పు: రోడ్డు పశ్చిమం: ఇతరుల భూమి లక్ష్మణ్ అమ్మినవారు:- రాజేందర్ కుమార్ జైన్ తండ్రి బిజయ్ సింగ్ దుర్గార్,వయస్సు 63 సంవత్సరాలు, నివాసం:15 కౌసల్య కాలనీ సికింద్రాబాద్ హైదరాబాద్ 500 009 తెలంగాణ,ఆధార్ నం. 6714 2812 9003, అతడి యొక్క ఆస్తిని విక్రయించడానికి అంగీకరించారు. కావున ఎవరైనా వ్యక్తులు పైన పేర్కొన్న ఆస్తిపై ఏదైనా అభ్యంతరం, హక్కు, టైటిల్, ఆసక్తి లేదా క్లెయిమ్ కలిగి ఉంటే, వారు దానిని 10 రోజుల్లోపు డాక్యుమెంటరీ రుజువుతో క్రింద పేర్కొన్న వ్యక్తికి తెలియజేయాలి. ఆ తర్వాత వచ్చిన ఏవైనా అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోరు లేదా నా క్లయింట్‌పై కట్టుబడి ఉండరు, వారు పేర్కొన్న ఆస్తి యొక్క అమ్మకపు దస్తావేజు నమోదును కొనసాగిస్తారు.

పి.జనార్ధన్ రెడ్డి , షాద్ నగర్, న్యాయవాది ఫోన్ నెంబర్: 9440325639

# మతిస్థిమితంలేని వ్యక్తి భూమిని కాజేసిన మాజీ సర్పంచ్

## న్యాయం చేయాలని కలెక్టరును ఆశ్రయించిన తల్లికొడుకు

## కలెక్టరేటు ముందు మందుడబ్బాతో కన్నీరుమున్నీరు



**జిల్లాప్రతినిధి పెద్దపల్లి, జూన్ 19 (ప్రజాదర్బార్):**

రోడ్డుప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయిన తమ భర్తను మోసం చేసి తమకున్న వ్యవసాయ భూమిని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని పేర్కొంటూ తల్లీకొడుకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేటు వద్ద గురువారం పురుగులమందు డబ్బా పట్టుకొని కన్నీరు మున్నీరయ్యారు. తలీ కొడుకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య అనే విశ్రాంత సింగరేణి ఉద్యోగి కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మతిస్థిమితం కోల్పోయాడని, తదనంతరం కోలుకున్నా ఆయన ఇంటిని, కుటుంబసభ్యులను వదిలిపెట్టి తిరుగుతున్నాడని తెలిపారు. ఇంటిని వదిలిపెట్టిన ప్రతీసారి ఎవరోఒకరు తిరిగి తీసుకువచ్చేవారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తనభర్త మానసిక పరిస్తితిని తెలుసుకున్న రాఘవపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేషం తన భర్త పేరున ఉన్న 4ఎకరాల 28గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆరోపించారు. గతంలో ఒకసారి ఇదే విధంగా ఇతరులకు భూమిని విక్రయించాలని చూడగా కొనుగోలు, అమ్మకాలు జరపకుండా కలెక్టరేటులో ఫిర్యాదు చేసి బ్లాక్ లిస్టులో పెట్టించినట్లు తెలిపారు. అయితే ఆడెపు వెంకటేషం తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, అధికారులను మభ్యపెట్టి బ్లాక్ లిస్టులో ఉన్న భూమి స్టేటసును మార్చివేయించి పట్టా చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై కలెక్టరుకు లిఖితపూర్వక ఫిర్యాదు ఇచ్చినప్పటికీ తీసుకోలేదని వాపోయారు. తమకు అధికారులు న్యాయం చేయక పోయినట్లయితే కలెక్టరు కార్యాలయంలోని ఆత్మత్యాగానికి పాల్పడుతామన్నారు. తమకు మాజీ సర్పంచ్ నుండి ప్రాణహాని ఉందని, అధికారులు స్పందించి మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేషంపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం చేయండి

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు



**గోదావరిఖని టౌన్, జూన్ 19 (ప్రజాదర్బార్):**

దేశ వ్యాప్తంగా జూలై 9న జరగ బోయే అఖిల భారత సమ్మె విజయవంతం కొరకై సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం తేది:19-06-2025.ఈ రోజు గోదావరిఖని హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు, టీ ఎన్ టీ యు సీ రాష్ట్ర నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జూలై 9న జరగబోయే సమ్మెలో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల రక్షణ. కనీస వేతనాలు 26 వేలు పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై. సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న సార్వత్రిక దేశవ్యాప్త సమ్మె అని అన్నారు. ఈ సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జులై 9న జరిగే సమ్మె విజయవంతం కోసం జరిగిన సన్నాహక సమావేశం లో చేసిన నిర్ణయాలు ఈనెల 23 నుండి 30 వరకు అన్ని డివిజన్లో ప్రెస్ మీట్ లు నిర్వహించాలని అలాగే జూలై 1 నుండి 7 వరకు అన్ని డివిజన్లో గేట్ మీటింగ్ లు, విస్తృత ప్రచారం సమ్మె నోటీసులు. అన్ని డిపార్ట్మెంట్లు, విభాగాలో ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు. హెచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ, ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు ఐ రాజేశం, టీ ఎన్ టీ యు సి నాయకులు దామోదర్ రెడ్డి, రాజనర్సు, హెచ్ ఎం ఎస్ నాయకులు నిరంజన్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు యోగా సాధనతో ఆరోగ్యం

## యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న

## ఐడీఓసీలో దశాబ్ది ఉత్సవాలు

**రాజన్న సిరిసిల్ల, జూన్ - 19, ప్రజాదర్బార్ ప్రతినిది:**

నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బీ శ్రీనివాస్ టీ స్వప్న పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల





సముదాయంలో గురువారం ఉదయం కామన్ యోగా ప్రోటోకాల్ పై జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్ టి స్వప్న యోగ ఆసనాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం ముద్రలు ధ్యానము తదితర అంశాలపై వివరిస్తూ.. చేయించారుప్రతి రోజు యోగా చేయడం వలన కలిగే లాభాలు, ఆరోగ్యం ఆనందం ఎలా పొందవచ్చు వంటి వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రామ్ రెడ్డి, ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్వరూప ,డాక్టర్ కళ్యాణి, డీపీఎం తిరుపతి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో జ్యోత్స్న మెండాకు పీహెచ్డీ

**పటాన్ చెరు, జూన్ 19, (ప్రజాదర్బార్):**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని జ్యోత్స్న మెండా డాక్టరేట్ కు అర్హత సాధించారు. యూపీఎల్సీలో డిజైన్ విధానం ద్వారా నాణ్యత యొక్క వినియోగం, ఎంచుకున్న మోతాదు రూపాలు, వాటి స్థిరత్వం కోసం విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. ఫణి రాజా గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ జ్యోత్స్న చేసిన ఆదర్శప్రాయమైన పరిశోధన విశ్లేషణాత్మక (అనలిటికల్) రసాయన శాస్త్ర రంగానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ అధ్యయనంలో ఆమె రెమోగ్లిఫ్లోజిన్, టెనెలిగ్లిప్టిన్, ఓలాన్జాపైన్, సమిడోర్ఫాన్, రిటోనావిర్, దారుసవిర్ తో సహా వివిధ ఔషధ సమ్మేళనాల అంచనా కోసం %స్రా-ఖూాజ% విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడం, ధృవీకరించడంపై దృష్టి సారించినట్టు తెలిపారు. అంతర్జాతీయ హార్మోనైజేషన్ కౌన్సిల్ (సీపీహెచ్) మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఈ పద్ధతులు, తక్కువ రన్ టైములు, తక్కువ ఫ్లో రేట్లను ఉపయోగించుకుంటూ అధిక ఖచ్చితత్వం, ఖచ్చితత్వం, సున్నితత్వం, దృఢత్వాన్ని ప్రదర్శించాయన్నారు. ఈ పరిశోధన నాణ్యత ద్వారా డిజైన్ (QbD) సూత్రాలను, ప్రయోగాల రూపకల్పన (DoE) సూత్రాలను సమర్థవంతంగా వర్తింపజేసి, పద్ధతి విశ్వసనీయతను నిర్ధారించడానికి, ముఖ్యంగా ఔషధ విశ్లేషణ, స్థిరత్వ అధ్యయనాలకు ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు. డాక్టర్ జ్యోత్స్న సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గీతం అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహిస్తూ, స్కాలర్ల విద్యా నైపుణ్యాలను



పెంపొందిస్తోందని తెలిపారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ





**యాదాద్రి(బీబీనగర్) జూన్ 19 (ప్రజాదర్బార్)**

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గురువారం బీబీనగర్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో గల ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు అరిగే శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శిలు తంతరపల్లి ప్రదీప్ గౌడ్, మారబోయిన వర్మ, దేశం విజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ బీబీనగర్ పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, నాయకులు పంజాల సదానంద గౌడ్, పృధ్వి, తూర్పునూరి మున్న, జుర్రు చందు యాదవ్, జేరిపోతుల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మానకొండూరులో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**దిశ, మానకొండూరు:**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానకొండూరు పల్లె మీద చౌరస్తాలో జరిగిన ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చల్లూరులో గ్రామంలో మృతుల కుటుంబాలకు

## కుమ్మిడి రాకేష్ రెడ్డి 50 కేజీల బియ్యం పంపిణీ

**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలకు ఆతిథి బిల్డర్స్ అధినేత కుమ్మిడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలకపల్లి లక్ష్మణ్, మధుసూదన్, బోదాసు సదయ్య, ఎండి సోహెల్, తాండ్ర లక్ష్మణ్, నారాయణదాసు, కార్తీక్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నివాసంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 19, ప్రజా దర్బార్:**
హైదరాబాద్ లోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నివాస గృహంలో గురువారం జాతీయ యువ నాయకులు,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేకును ఎమ్మెల్యే కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, నాయకులు బాణాపూరం ప్రతాప్ రెడ్డి, గుర్రపు శ్రీనివాస్ పటేల్, కిష్టారెడ్డి,బసప్ప,ప్రజాపండరి, నాగభూషణం గౌడ్,అజయ్ రెడ్డి,అనీస్, బంగ్లా ప్రవీన్ కుమార్, శంకు లక్ష్మయ్య, వీరారెడ్డి, చాకలి సాయిలు, బోయిని హరిన్ కుమార్, సయ్యద్ రఫీక్, షేక్ మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద. కార్పొరేటర్ జగన్



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూన్,19,**
సీఎం సహాయనిధి నిరుపేదలకు గొప్ప వరంగా మారిందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన బి.వీరయ్య (37) తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని సంప్రదించారు. ప్రజా సంక్షేమాన్ని ప్రథమ ప్రాముఖ్యతనిచ్చే ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా, స్థానిక కార్పొరేటర్ జగన్ ఎల్.ఓ.సి.చెక్కును లబ్ధిదారుడు వీరయ్య కుటుంబానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతీ నిరుపేద కుటుంబం ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, సాజిద్, మైముద్, ఆజమ్, మద్ది శ్రీనివాస్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయికి ఎంపికైన స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు



**మరిపెడ ప్రజా దర్బార్ జూన్ 19:-**
మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19న మండలస్థాయిలో స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశాలకు ఎంపిక పోటీలు జరిగాయని ఎంఈవో అనితా దేవి గురు వారం తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్ లో 4వ తరగతిలో ప్రవేశాలకు బాల, బాలికలకు ఎంపికలు జరిగాయి. ఈ పోటీలలో 20 మందిని ఎంపిక చేయనుండగా, హాజరైన 13 మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. బాలుర లో ఎం.సాత్విక్ నాయక్, ఎం. రోషన్, పి. చిన్న, ఆర్. జై సాయినాథ్, ఏ. వీక్షిత్, కే. సంజయ్, పి. ప్రణీత్ కుమార్, బి. వర్షిత్, ఏ. ప్రేమ్ చంద్, బాలికలలో బి. శ్రావణి, బి. నందన, ఎం. అముక్తమాల్యద, బి. వర్షిత, బి. సాత్విక జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు 24 జూన్ జిల్లాస్థాయి పోటీలకు ఎన్టీఆర్ స్టేడియం మహబూబాబాద్ లో హాజరు కావలసి ఉంటుంది. కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను తీసుకొని ఉదయము ఎనిమిది గంటల వరకు హాజరు కావాలి. విద్యార్థులతో పాటు వారి యొక్క సర్టిఫికెట్లను కూడా తీసుకొని రావాలి.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ రామ్మోహన్ బయగాని, వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి, రాంబాబు, స్వప్న, రమ, శ్రీకాంత్, శ్రీనివాస్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై నాన్ బెయిలబుల్ వారెంట్లను (NBWs) అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలి**

**జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం సాయంత్రం 06 నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు,జరిమానాలు తప్పవు**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల, జూన్ 19, ప్రజాదర్బార్ ప్రతినిది:**
గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలి అని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని, రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంచాలని , ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలనీ అధికారులను ఆదేశించారు.

**నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పకడ్బందీగా జారీ చేయాలి**

ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందిఅన్నారు.

**జిల్లా వ్యాప్తంగా ముమ్మర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తరుపున ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం రోజున సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుదని,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు జరిమనలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో సి.ఐ లు కృష్ణ,మొగిలి, శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్ల కురుమలు సంఘటితమై ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలి

**గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల కార్యదర్శి మద్దెల రాజు**

**జిఎంపిఎస్ జిల్లా 3వ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) (తొర్రూరు) జూన్ 19 (ప్రజాదర్బార్):**
గొల్ల కురుమలు సంఘటితమై ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల కార్యదర్శి, అమ్మపురం పెద్దగొల్ల మద్దెల రాజు అన్నారు. గురువారం మండలంలోని అమ్మపురం గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దెల రాజు జిఎంపిఎస్ తొర్రూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ రాము తో కలిసి మాట్లాడుతూ గొల్ల కురుమలు రాజకీయంగా బాగా వెనుకబడి ఉన్నామని నేటి యువత ఐక్యమై అందరినీ ఐక్యం చేస్తూ రాజకీయ రంగంలో ముందుండాలని... రానున్న స్థానిక ఎన్నికల్లో గొల్ల కురుమలు అన్ని చోట్ల నుండి పోటీ చేయాలని పోటీ చేసిన చోట మన గొల్ల కురుమలను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని అన్నారు. ప్రతి గ్రామంలో మన గొల్ల కురుమలే ఎక్కువగా ఉంటారు కాబట్టి స్థానిక ఎన్నికల్లో గొల్ల కురుమలను అధిక సంఖ్యలో గెలిపించుకోవాలన్నారు. 22 ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా 3వ మహాసభలను గొర్ల కాపర్లు గొల్ల కురుమలు సంఘం నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పల్లె బీరయ్య, ఉపాధ్యక్షులు బట్ట మేకల కొమురయ్య, మద్దెల కొమురయ్య, నక్క బిక్షం, సంతోష్, అశోక్, ఐలయ్య, దూడయ్య, నర్సయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతా మీ ఇష్టమేనా...

**మున్సిపాలిటీలో ఏం జరుగుతోంది**

**భవన నిర్మాణ శాఖ లో భారీ అక్రమాలు**

**గాడి తప్పిన పాలన**

**అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే ఏలేటి అసహనం**



**నిర్మల్, జూన్ 19(ప్రజాదర్బార్, ప్రతినిధి)**
నిర్మల్ మున్సిపాలిటీలో పాలన గాడి తప్పుతోంది...అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు...అంతా మీ ఇష్టమేనా...అసలు మున్సిపాలిటీలో ఏం జరుగుతోంది అంటూ నిర్మల్ ఎమ్మెల్యే, బి జె ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.గురువారం మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు.

**భవన నిర్మాణ శాఖ అస్తవ్యస్తం..**

నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణ శాఖ పనితీరు అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్యే, బి జె ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏడాది కాలంలో ఎన్ని నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు...అనుమతులు లేకుండా నిర్మించిన భవనాల విషయం లో ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆక్రమణలపై ఎందుకు స్పందించడం లేదు... ఫిర్యాదులు ఇచ్చినా ఎందుకు స్పందించడం లేదంటూ నిలదీశారు... అనుమతులు లేకుండా నిర్మించిన భవనా లను, షెడ్లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. పూర్తి వివరాలు ఇవ్వాలని భవన నిర్మాణ శాఖ అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు.దీంతో అధికారుల వద్ద సరైన సమాచారం లేకపోవడం తో నీళ్లు నమిలారు.దీంతో అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మూడు రోజుల్లో వస్తా పూర్తి సమాచారం తో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

**గాడి తప్పిన పాలన..**

నిర్మల్ మున్సిపాలిటీలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసారని నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. అక్రమాలకు పాల్పడుతున్న వారికి, ఏసీబీకి పట్టుబడిన వారికి రెవెన్యూ శాఖలో యధావిధి స్థానాల్లో మళ్ళీ బాధ్యతలు ఎలా ఇస్తారని కమిషనర్ను ఎమ్మెల్యే నిలదీశారు. నిర్మల్ మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న సిబ్బంది పూర్తి వివరాలు ఇవ్వాలని అన్నారు. ఏ అధికారి బాధ్యతతో పనిచేయడం లేదని, దీంతో ప్రజాపాలన అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. అధికారులు పట్టణంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోకుండా కార్యాలయంలో కాలక్షేపం చేస్తూ రోజులు గడుపుతున్నారని అన్నారు. ప్రతి అధికారి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు మూడు రోజుల్లో మళ్లీ వస్తానని పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను హెచ్చరించారు.

# నిర్మల్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నిర్మల్, జూన్ 19(ప్రజాదర్బార్, ప్రతినిధి)**
పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పీసీసీ పరిశీలకులు అవేజ్, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని వర్గాలకు పార్టీలో సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమానికి రాహుల్ గాంధీ పాటుపడుతున్నారని అన్నారు. దేశ ప్రజలను ఏకం చేయడానికి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టారని అన్నారు. పార్లమెంట్ లో ప్రజల పక్షాన నిలబడి, భారత రాజ్యాంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చే ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు. భగవంతుడు రాహుల్ గాంధీకి మంచి ఆరోగ్యాన్ని, ఆయుష్షుని ప్రసాదించాలని దేశ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఇందులో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,నిర్మల్ ,సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమా భీమ్ రెడ్డి ,అబ్దుల్



హాది,మాజీ మునిసిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్,పట్టణ అధ్యక్షులు చిన్ను, మాజీ ఎంపీపీ లు కొరిపల్లి రామేశ్వర్ రెడ్డి ,పాల్దే అనిల్ ,మాజీ ఏఎంసీ దేవేందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మాజీ కౌన్సిలర్లు నల్లూరి పోశెట్టి ,నరేందర్, నేరెళ్ల వేణు ,గండ్రత్ రమణ , మండల అధ్యక్షులు ఓడ్నాలా రాజేశ్వర్ ,సాగర్ రెడ్డి తక్క ల,మధుకర్ రెడ్డి ,దేవరకోట ఆలయ చైర్మన్ కొండా శ్రీనివాస్ ,సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గంగోని బురాజ్,మొహమ్మద్ అజర్ ,వెంకటరమణ రెడ్డి ,ఉమామహేశ్వర్,కొట్టే శేఖర్,గాండ్ల విలాస్ ,అయ్యనగారి పోశెట్టి ,శ్యామకూర రాము,ఎంబడి రాకేష్ నాయకులు ,కత్తి సురేష్ ,అంబాజీ కలీల్ ,చిరంజీవి , నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమత్తులు చేయించిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (20జూన్ ):** పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామం నుంచి సలుగుపల్లి గ్రామం వరకు రోడ్డు మార్గం చాలా అధ్వానంగా మారి గుంతలతో దర్శనం ఇస్తుంది. వర్షాకాలం కావడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అయితే గత 6 నెలల క్రితం కూడా పెంచికల్పేట్ నుంచి సలుగుపల్లి వరకు కార్యకర్తలు శ్రమదానంతో రోడ్డు మరమత్తులు చేశారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచన మేరకు కోనేరు అభిమానుల శ్రమదానం తో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పని చేసే ఏకైక మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ మండల కోనేరు నాయకులు , కార్యకర్తలు, కోనేరు అభిమానులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## 2047వరకు తలసేమియా,

# సికిల్ సెల్ ను పూర్తిగా తొలగించడమే లక్ష్యం

**ఉప కార్యదర్శి గణేష్ నాగరాజన్**




**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:–** 2047 వరకు తలసేమియా, సికిల్ సెల్ లను పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా అందరం సమిష్టిగా పనిచేద్దామని ఉప కార్యదర్శి గణేష్ నాగరాజన్ అన్నారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ – ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, తల సేమియా, సికిల్ సెల్ నోడల్ అధికారి డా. వినోద్‌లతో కలిసి ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కార్యదర్శి మాట్లాడుతూ 2047 వరకు తలసేమియా, సికిల్ సెల్ ను పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు గిరిజన గ్రామాలలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తల సేమియా, సికిల్ సెల్ తొలగింపు కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా తీసుకోవడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాలలో అధికంగా ఉన్నందున గిరి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సికిల్ సెల్ తో పాటు ఇతర వైద్య పరీక్షలను స వ ం ర్థ వ ం త ం గా నిర్వహించాలని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, వైద్య చికిత్సలపై సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మందులు ఎటువంటి ఉపసమానాన్ని అందించక పోతే శస్త్ర చికిత్స పద్ధతులు సూచించబడతాయని, మందులు, రక్తమార్పిడి, మూలకణాల మార్పిడి, జీవనశైలి మార్పులు –స్వీయ సంరక్షణ వంటి పద్ధతులను అవలంబించడం ద్వారా వ్యాధి నియంత్రణ సాధ్యపడుతుందని అన్నారు. విద్యా సంస్థలలో సికిల్ సెల్ నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు 100 శాతం పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పూర్తి సమన్వయంతో విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రధానమంత్రి ధర్తీ అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్, వికసిత్ భారత్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని 102 గిరిజన గ్రామాలలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి సముదాయాలకు చెందిన ప్రజల జీవితాలకు భద్రత కల్పించి సికిల్ సెల్ అనీమియా నుండి విముక్తితో పాటు వ్యాధి బారిన పడిన పిల్లలు, కుటుంబాల జీవితాలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్, జుగా కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జన్ మన్ పథకం పి వి టి జి ల కొరకు, జుగా పథకం గిరిజనులందరికీ వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను గిరి గ్రామాలలో అమలు చేస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన గ్రామాలలో రక్తహీనత, పోషకాహార లోపాలను అధిగమిస్తూ ముప్ప లడ్డు, ఇతర పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలందరికీ రక్త పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రక్త పరీక్షలలో ఎవరైనా వ్యాధిగ్రస్తులుగా గుర్తించినట్లయితే తగు వైద్య శిబిచ్చలు అందించడం జరుగుతుంది తెలిపారు. అలాగే జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తల సేమియా, సికిల్ సెల్ ఒక తరం నుండి మరొక తరానికి కొనసాగుతూ ఉంటుందని, స్వీయ నియంత్రణ జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రజలలో సికిల్ సెల్ వ్యాధిని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. జిల్లాలో 10 మొబైల్ మెడికల్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, డిసెంబర్ 2023 నుండి జిల్లాలోని అన్ని పి.వి.టి.జి. గ్రామాలలో ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మెడికల్ యూనిట్ల బృందాల ద్వారా ఆరోగ్య, ఆశ కార్యకర్తల సమన్వయంతో 10 రోజులలో 100 శాతం పరీక్షలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలలోని విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని 16 మంది తల సేమియా వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను

# క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:–** ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వివిధ భూ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల,



పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతంపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కొరకు అన్ని వసతులు కల్పించడం జరిగిందని, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలలో చేర్పించాలని, బడి వయసు గల పిల్లలు పాఠశాల బయట కనపడకూడదని తెలిపారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం నాణ్యమైన రుచితో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పాఠశాలలలోని ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు త్వరగా అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రియాజ్ అలీ, విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, నాయబ్ తహసిల్దార్ పోచయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రైతులు పాల్గొన్నారు.



# ఆర్మీ జవాన్‌కి నివాళులు



**శాయంపేట, జూన్ 19 ప్రజాదర్బార్ :** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ అరికిళ్ల ప్రవీణ్ మృతి చెందగా, విషయం తెలుసుకున్న బీజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ గురువారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతి పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు బీజెపి రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, శాయంపేట బీజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ, బీజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై శేఖర్ రెడ్డిని సన్మానించిన

# గట్టు తిరుపతి గౌడ్ శంకరపట్నంలో కాంగ్రెస్ నాయకులు




**శంకరపట్నం ప్రజా దర్బార్:** జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎస్సై శేఖర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు గట్టు తిరుపతి గౌడ్,శాలువాలు సమర్పించి సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు వారి సేవలను ప్రశంసించగా, ఎస్సై శేఖర్ రెడ్డి మండల పరిధిలోని సమస్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, సీనియర్ నాయకుడు వెంకటేష్‌తో పాటు పలువురు నాయకులు ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాల

# మంజూరు పట్ల హర్షం



**కల్వకుర్తి ప్రజా దర్బార్ జూన్ 19** ఊర్కొండ మండలం మాధారం, గుడిగాని పల్లి గ్రామాలకు అంగన్ వాడి కేంద్రాలను మంజూరు చేయించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి మాదారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ధ్యాప నిఖిల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. జడ్చర్ల నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన అనిరుద్ రెడ్డి గత పది సంవత్సరాలుగా జరగని పనులను కేవలం 16 నెలల్లోఊరుకొండ మండలాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నాడని ఆయన తెలిపారు. నూతనంగా మంజూరైన ఒక్కో అంగన్ వాడి కేంద్రం నిర్మాణానికి రూ. 8 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి మాదారం, గుడిగానిపల్లి గ్రామాల ప్రజల తరపున, వ్యక్తిగతంగా ధ్యాప నిఖిల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**కల్వకుర్తి ప్రజా దర్బార్ జూన్ 19** ఊర్కొండ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గువ్వ పెద్ద నాగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, నరసింహ రెడ్డి, నరసింహ, అనిల్, పవన్, వెంకటయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**దండేపల్లి, జూన్ 20( ప్రజా దర్బార్) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను దండేపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పురుగు మందుల

# వ్యాపారుల్లో గిరిజనేతరులు..!

**తక్షణమే గిరిజనేతర్ల లైసెన్సులు రద్దు చేయాలి**



**జూలూరుపాడు (ప్రజాదర్బార్)జూన్ 19:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని సమావేశంలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జూలూరుపాడు మండలం పూర్తిగా ఏజెన్సీ మండలలో 1/70 యాక్ట్ అమల్లో ఉండగా మండలంలో గంటకొకటి పుట్టగొడుగుల్లా ఫెర్టిలైజర్స్ షాపులు పుట్టుకొస్తున్నాయి వాటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన అమాయక గిరిజన రైతులు ఎంతో మంది నష్టపోతూ, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంతే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ విత్తనాలను తీసుకొచ్చి జూలూరుపాడు మండలంలో ఉన్న దళిత గిరిజన పేద రైతులకు అత్యధిక పంట పండుతాయని మాయ మాటలు చెప్పి నకిలీ విత్తనాలు అమాయక గిరిజన రైతులకు అంటగట్టి పంట పండకపోవటంతో రైతులు ఆందోళన చెంది దళారులను అడగగా రైతులపై దాడులకు దళారులు పాల్పడుతూ ఎన్నో ఇబ్బందులకు పేద రైతులను గురి చేస్తున్నారు కావున తక్షణమే జూలూరుపాడు మండలంలో గిరిజనేతర్ల పేర్లపై ఉన్నటువంటి ఫెర్టిలైజర్ షాపుల లైసెన్స్ లను తక్షణమే రద్దు చేసి 100కు 100% గిరిజనలే వ్యాపారం చేసే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం నాయక్, చరణ్ నాయక్, శివ నాయక్,వంశీ నాయక్ తదితరు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన చెందాలి

**మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వం లక్ష్యం**

**జగ్గన్నపేటలో కుట్టు మిషన్లు, ధ్రువపత్రాల పంపిణీ**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్ 19(ప్రజాదర్బార్):**
మహిళా సంఘాలను బలోపేతం చేసి వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణం లో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్, ధ్రువపత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చాలా మంది నైపుణ్యం లేని కారణంగా ఉపాధికి దూరంగా ఉంటున్నారని, దూర ప్రాంతాలకు పనికోసం వెళ్ళి మళ్ళీ ఇంటికి వెనుతిరిగి వస్తున్నారని, ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మహిళలు ఉన్నదగ్గరనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు. విధ్యార్థులకు బట్టలు కుట్టించడం ద్వారా



మహిళా సంఘాలకు దాదాపు 30 కోట్ల రూపాయల లాభం వారికి చేకూర్చడం జరిగినదని తెలిపారు. 15 సం.ల నుండి 60 సం.ల లోపు వయస్సున్న మహిళలు అందరూ తప్పకుండా మహిళా సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవకాశాలను అందించడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ ప్రగతి పథంలో నడిచేలా మనమంతా ముందడుగు వేద్దామని అభిలషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసే ఉద్దేశ్యంతో మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో జగ్గన్నపేట గ్రామంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలవారీ ఆదాయం కూడా చేకూరేలా చూసి ఈ కార్యక్రమాన్ని పరిపూర్ణం చేయడం జరుగుతున్నదని ఇప్పటికే 3 కంపెనీలతో మాట్లాడటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన 175 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించడం జరిగినదని అన్నారు.అనంతరం డేటాప్రో సంస్థ నిర్వాహకులు రవీందర్ మాట్లాడుతూ డేటాప్రో సంస్థ ద్వారా విజయవంతము గా ఇట్టి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం లబ్దిదారులకు మొదటి విడతగా 75 కుట్టు మిషన్ లను మంత్రి అందచేశారు.అనంతరం ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు సిడిపిఓ శిరీష ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం లో చేరిన చిన్నారులకు మంత్రి సీతక్క , కలెక్టర్ లు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి తుల రవి, డి ఎస్ పి రవీందర్, ట్రైబల్ వెల్ఫేర్డి డి పోచం, ఎం పి డి రామక్రిష్ణ, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ( డి హెచ్ ఈ డబ్ల్యూ) డి ఎం సి రమాదేవి, డి సి పి ఓ జె. ఓంకార్, ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం, డీసీపీయూ, సిహెచ్ఎల్ , సఖి, డేటాప్రో సంస్థల సిబ్బంది, శిక్షణ లో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 20 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



**ప్రజాదర్బార్, కరీంనగర్ రూరల్:**
కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామం స్టేజి వద్ద వర్షాలు పడ్డప్పుడు వరద నీళ్లు షాపులకు ఇండ్లకు వచ్చి చేరి ఇబ్బందులు పడుతున్నందున స్థానిక నాయకులు సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం కోసం 20 లక్షలు సుడా నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమదృష్టితో చూస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ముంపు వల్ల ఇబ్బందులు పడుతున్నామని సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించినందుకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, మాజీ సర్పంచ్ గాజుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు,జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, గాజుల క్రాంతి, గాదె శివరామ్, బెజ్జంకి శేఖర్,అనుముల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# నమ్మితే నట్టేట ముంచిన తమ్ముడు

**క్యాష్ కౌంటర్ అప్పగిస్తే కోటి 37లక్షలకు టోపీ**

**అడిగితే సొంత అన్ననే చంపుతానని బెదిరింపులు**

**పోలీసులు ఛాంబర్స్ న్యాయం చేయాలని**

**విలేకరుల సమావేశంలో బాధితుని వేడుకలు**



**వరంగల్ ప్రజాదర్బార్ జూన్ 19:**
తోడబుట్టిన తమ్ముడే కదా అని చేరదీసి వ్యాపారంలోని ఆర్థిక లావాదేవీలను అప్పజెప్పితే నమ్మిన తమ్ముడే కోటి 37 లక్షలు కొట్టేసి అన్నకు శటగోపం పెట్టి అన్నను నట్టేట ముంచిడమే కాకుండా డబ్బులు అడిగినందుకు సొంత అన్నను అన్న కుటుంబాన్ని చంపుతానని బెదిరిస్తుండడంతో బాధితుడైన అన్న న్యాయం కావాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ను పోలీసులను ఆశ్రయించినాడు. కాలం కరిగిపోతూ అప్పులు పెరిగి పోతుండడంతో తన ఆవేదనను గురువారం పత్రిక విలేకరుల ముందు వెల్లబోసుకుంటూ ఛాంబర్స్ ప్రతినిదులు, పోలీసులు న్యాయం చేయాలని మీడియా ద్వారా వేడుకున్నాడు. బాధితుడు చల్ల సాంబలింగం ఏణుమాముల వ్యవసాయ మార్కెట్లో 2016 నుండి కేశవ ట్రేడర్స్ పేరుతో అడ్తి షాపును నిర్వహిస్తున్నాడు అయితే తన సొంత తమ్ముడు చల్ల సంపత్ ను నమ్మి తన షాపులో క్యాష్ కౌంటర్ అప్పజెప్పి తాను బయట విషయాలు చూసుకుంటుం డగా తమ్ముడు ఈక్రమంలో వ్యాపారంలో వచ్చిన రూ.24 లక్షల లాభం, 12లక్షల తక్ పట్టీల డబ్బులు 37లక్షల నగదు, ప్లాట్ల వ్యాపారంలో మరో 83 లక్షల రూపాయలు తన సొంతానికి వాడుకున్నా డని తెలిపాడు. వ్యాపారంలో వచ్చిన నగదు కనిపించక పోవడంతో తమ్ముణ్ణి నిలదీయగా వాడుకున్నానని దిక్కున చోట చెప్పుకో అని బెదిరించి అడ్డం తిరగడంతో తాము చాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రెటరీ చక్రపాణి వద్దకు వెళ్లగా, అతను పంచాయతీ నిర్వహించి తన తమ్ముడి నుండి తనకు రూ. 20 లక్షల విలువ చేసే భూమి, రైతుల వద్ద నుండి రావలసిన మరో 10లక్షలు వచ్చేటట్లు తీర్మానం చేశారని అన్నారు. ఈపంచాయతీ తనకు నచ్చకపోవడంతో తాను మూడు నెలల క్రితం ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రెటరీ చక్రపాణి పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పంచాయతీ తీర్మాన పత్రాన్ని పోలీసులకు చూపించగా పోలీసులు సైతం పెద్దలు చేసిన తీర్మానానికి కట్టుబడి ఉండాలని అంటున్నారని అన్నారు. దీంతో తాము విషయాన్ని అర్తి సెక్షన్ అధ్యక్షుడు లింగారెడ్డి వద్దకు వెళ్లగా లింగారెడ్డి సైతం చక్రపాణి చేసిన తీర్మానం ప్రకారమే నేర్చుకోవాలని లేని యడల నీ ఇష్టం ఉన్న చోటు చెప్పుకోవాలని నిర్లక్ష్యంగా మాట్లాడాలని ఆవేదన వ్యక్తం చేశారు. తాను వ్యాపారం కోసం అప్పుగా రూ.45 బ్యాంకులో, తెలిసిన వారి వద్ద నుండి మరో 45 లక్షలు అప్పుగా తీసుకున్నానని అన్నారు. తమ కూతురికి కట్నంగా ఇచ్చిన ఫ్లాట్ సైతం బ్యాంకులో కుదవబడి ఉందని తనకు రావలసిన డబ్బులు ఇవ్వాలని తన తమ్ముడిని ఎంత ప్రాధేయపడిన కనీస కనికరం చూపించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తన తమ్ముడి నుండి తనకు, తన కుటుంబానికి ప్రాణ భయం ఉన్నందున చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పోలీసులు, జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేనిదే తమ కుటుంబానికి ఆత్మహత్యలే శరణ్యమని వేడుకున్నారు.

# గంట రవికుమార్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు చేయూత

**గంట రవికుమార్ ఫౌండేషన్ ద్వారా**

**పేద విద్యార్థులకు చేయూత**

**రాష్ట్ర స్థాయి ర్యాంకర్**

**'అక్షర'కు 3వేల ఆర్థిక సాయం**



**వరంగల్ ప్రజాదర్బార్ జూన్ 17:**
గంట రవికుమార్ ఫౌండేషన్ తరపున పేద విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన బావండ్లపల్లి అక్షర ను మంగళవారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అభినందించి ఆర్థిక సహాయం అందించారు.
ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అక్షర గురుకుల ప్రవేశ ఫలితాలలో రాష్ట్ర ర్యాంకు సాధించి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించారని అన్నారు.
గంట రవి కుమార్ ఫౌండేషన్ తరుపున భవిష్యత్తులో అక్షర చదువుకు తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం బద్రునాయక్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఫౌండేషన్ సభ్యులు సామల వేణు, కందుకూరి విజయ్ కుమార్, కాల్వల వాసు, కాళీ రాజు, బోడకుంట్ల శివకుమార్ స్థానికులు బొల్లె సాంబయ్య పాల్గొన్నారు.

## ఇర్విన్‌లో గుంటల్లో భూముల విక్రయాలు?

# కొందరి పైనే చర్యల వెనుక మర్మమేమిటి?

**గ్రామ కార్యదర్శి వైఖరిపై**

**అసంతృప్తి వ్యక్తం చేస్తున్న జనం**

**మాడుగుల జూన్ 19(ప్రజా దర్బార్)**
ఆలు లేదు సూలు లేదు అల్లుడు అమోఘం అన్న చందాన మాడుగుల మండలంలోని ఇర్విన్ గ్రామం మండలం అవుతుందని అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బి ఆర్ఎస్ పార్టీలతోపాటు ఇప్పుడిప్పుడే రంగంలోకి వస్తున్న బిజెపి నాయకులు సైతం ఊకదంపుడు ప్రచారం చేస్తూ అమాయక ప్రజానీకానికి అధిక ధరలతో గుంటల్లో భూముల విక్రయం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పరిశీలన చేయాల్సిన అధికారులు అవినీతికి పాల్పడడంతో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండటం పట్ల పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. మాడుగుల మండలం లోనే అత్యధికంగా ఇర్విన్ లో నడుస్తున్న ఈ దందా వెనక మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, వీరి చొరవతో చుట్టుపక్క గ్రామాలకు చెందిన నాయకులు కలిసి గుంటల్లో భూముల దందాతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వారు వ్యాపారం కొనసాగిస్తున్నారేకానీ మునుముందు ప్రభుత్వ నిబంధనలువర్తిస్తే ఎవరు నష్టం పోతారనేది వేల కోట్ల డాలర్ల ప్రశ్న. ఇప్పటికైనా మండలంలో జరుగుతున్న ఈ అక్రమ గుంటల వ్యాపారంపై తాసిల్దార్ ఎంపీడీవో అధికారులు పరిశీలన చేయాలని పలువురు కోరుతున్నారు.



# బీసీలను అవమానించేందుకే పంచాయతీ ఎన్నికలు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్**




**జూన్ 19 ప్రజా దర్బార్ నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని గురువారం రోజు బిసి కార్యాలయం లో నిర్వహించినటువంటి కార్యక్రమాన్ని ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు ఇవ్వకుండా నే ఎన్నికలు నిర్వహించి బీసీలను అవమానించేందుకు చూస్తోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ గురువారం రోజున నాగర్ కర్నూల్ జిల్లా మాట్లాడారు. బీసీలకు 42% రిజర్వేషన్ల నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సామాజిక న్యాయానికి విఘాతం కల్పించే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ నేతలు,మంత్రుల ప్రకటనలు చూస్తే బీ ఆర్ఎస్, బిజెపిలకు తాము భిన్నంగా లేమని నిరూపిస్తున్నారని అన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు 34% రిజర్వేషన్ల నుంచి 22% రిజర్వేషన్లకు తగ్గించి ఇస్తామని చెప్పి 18% మాత్రమే ఇచ్చిందన్నారు. అదే బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని ఆరోపించారు బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసింది కానీ 22% బీసీ రిజర్వేషన్ లతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు ద్రోహం చేసిన వాళ్లే అవుతారని ఆయన హెచ్చరించారు భవిష్యత్తులో బీసీలు కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో ఉండరని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ స్థాయిలోనే కాంగ్రెస్ పార్టీని బీసీలు భూస్థాపితము చేయనున్నారని ఆయన పేర్కొన్నారు బీసీలను ఏడు దశాబ్దాలుగా అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రంలో అవమానిస్తూ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి రాజకీయాలు ఇకపై చెల్లవని పేర్కొన్నారు.

బీసీల్లో రాజకీయ చైతన్యం వచ్చిందని చెప్పారు అవమానకరమైన రాజకీయాలు ఎవరు చేసినా బీసీ సమాజం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు బీసీ రిజర్వేషన్లు 42% పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

# జీవో 49రాజ్యాంగ విరుద్ధం

**బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ బిట్టి శ్రీనివాస్**

**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (20జూన్ ):**

గురువారం రోజ బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ బిట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ టైగర్ కాంజర్వేషన్ రిజర్వ్ కొమురం బీమ్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 49పూర్తిగా రాజ్యాంగ విరుద్ధామని కేవలం 7పులులా కోసం 7లక్షల మంది ఆదివాసులను నిరాశ్రయులను చేయాలనీ కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తుందని వన సంపదకు వ్యతిరేకం కాదని తీసుక వచ్చిన 49జీవో ను రద్దు చేయాలనీ అలాగే గద్వాల్ జిల్లా పెద్ద దన్ వడ రైతులకు బేడీలు వేయడాన్ని కాండిస్తూ మరోసారి రైతులకు బేడీలు వేసి అవమానించిన రేవంత్ రెడ్డి సర్కార్ గద్వాల్ జిల్లాలోని పెద్ద ధాన్వడా వద్ద ఇతనాల్ ఫ్యాకేటరీ వద్దని ఆందోళన చేసిన రైతుల చేతులకు బేడీలు వేయడం ఇదెక్కడి న్యాయం అని ప్రభుత్వం ఇచ్చిన 420హామీలను అమలు చేయడం పైన ద్రుష్టి పెడితే బాగుంటుందన్నారు.




ఈ కార్యక్రమం లో పున్నం తోగన్న,సుంపుటం గోపాల్, నాయిని సాయికుమార్ మండల నాయకులు పాల్గొన్నారు.

# కుండ బద్దలు కొట్టిన కొండ

**రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకల్లో కొండా మురళి సంచలన వ్యాఖ్యలు**

**ఇతర పార్టీల్లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలవాలని సవాల్**

**పరోక్షంగా కడియం శ్రీహరిని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు**

**ముసలోడని ఎమ్మెల్యేగా ప్రకాష్ రెడ్డికి పరకాలలో ఛాన్స్ ఇచ్చామంటూ కామెంట్**

**తూర్పులో కొండ సురేఖ, పరకాలలో బిడ్డ సుస్మిత పోటీలో ఉంటారని స్పష్టం**

**పైసలు పంచి గెలిచుడే అంటూ పేల్చిన తూటాలు**



**వరంగల్ ప్రతినిధి ప్రజాదర్బార్ జూన్19:**

వరంగల్‌లో కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ మంత్రి కొండ సురేఖ భర్త కొండ మురళి గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలతో వరంగల్ నగరంలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. వేరే పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఉద్దేశించి పరోక్షంగా వ్యంగ్య అస్త్రాలు సంధించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముసలోడని ఒక్కసారి ఛాన్స్ పరకాలలో ఇవ్వాలని ప్రాదేయ పడితే గెలిపించామని అంటూ సంబోధించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పోచం మైదాన్ సెంటర్లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వేడుకల్లో గత కొన్ని రోజులుగా సైలెంట్ గా ఉన్న కొండ మురళి కుండ బద్దలు కొడుతూ రాజకీయ తూటాలు పేల్చారు. ఎమ్మెల్యేలు రేవూరి, కడియం పై పరోక్షంగా కొండా తనదైన శైలిలో మాస్ వార్నింగ్ తో విరుచుకుపడ్డారు. ప్రతి మగవాడు మీసాలు గడ్డాలు గీసుకుంటాడని అందుకు విరుద్ధంగా కనుబొమ్మలు గీసుకునే నాయకుడు ఎమ్మెల్యేగా ఉన్నాడని కనుబొమ్మలు లేని నాయకుడు అంటూ వ్యంగ్యంగా కడియం శ్రీహరిని ఉద్దేశించి విమర్శించారు. టిడిపిని భ్రష్టు పట్టించి చంద్రబాబు నాయుడును ఓడించడమే కాకుండా కెసిఆర్ పార్టీలో చేరి ఆయనను కూడా ఇంట్లో కూర్చోపెట్టడని పేర్కొంటూ ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ గా పేరు ఉన్న ఆ వ్యక్తి పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని అంత సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని కడియం శ్రీహరిని ఉద్దేశించి పరోక్షంగా హెచ్చరించారు. 75 ఏళ్ల దరిద్రుడు, ముసలోడు పరకాల ఎమ్మెల్యే అయ్యాడన్న కొండ మురళీ ఎన్నికలకు ముందు మా వద్దకు వచ్చి ఆ నేత మా కాళ్లు పట్టుకొని ఈసారి సీటు నాకు వదిలిపెట్ట మనీ దేహి అన్నాడని పేర్కొన్నారు. బయట పార్టీ నుంచి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన మీకు ఇజ్జత్ ఉంటే మీ పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని కొండా మురళి బహిరంగ సవాల్ విసిరారు. తన ఎస్కార్ట్ వ్యవహారంపైన వస్తున్న విమర్శలను ఉద్దేశించి వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఉద్దేశించి పోలీస్ శాఖలో ఉన్న కోవర్టుల పనిపట్టులని శాఖలో అంతర్గతంగా ఉండాల్సిన మెమోల విషయం ఎలా బయటికి వచ్చింది అంటూ వరంగల్ సీపీకి హితబోధ చేశారు. కొండ మురళి పెద్ద ఎస్కార్ట్ అని తనకు పోలీస్ ఎస్కార్టులు అవసరం లేదని అన్నారు. రెండు సామాజిక వర్గాలు తన కుటుంబానికి అండగా ఉన్నాయని బీసీల మద్దతు ఉన్నంత వరకు కొండ సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదని ఆయన అన్నారు. పేపర్లో వార్తలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని కార్యకర్తలు సురేఖ మంత్రి పదవి పోతుందని భయపడాల్సిన పని లేదని భరోసా ఇచ్చారు. వరంగల్ తూర్పులో మళ్లీ గెలిచేది కొండ సురేఖనే అని పరకాల గురించి అడుగుతున్నారు కాబట్టి తూర్పులో కొండ సురేఖ, పరకాలలో తన కూతురు కొండ సుస్మిత పటేల్ పోటి చేస్తుందని ప్రకటించారు. తనకు ఏ పదవులు అవసరం లేదని తాను నామినేటెడ్ మాత్రమే అని స్థానిక సంస్థల ఎన్నికల్లో, కార్పొరేషన్ ఎన్నికల్లో వచ్చే ఎమ్మెల్యే ఎన్నికలలో పైసలు పంచి గెలిపించుకోవడమే అని ముగించారు.

ఈ సంచలన వ్యాఖ్యలతో నగరంలో ఒక్కసారిగా రాజకీయ ధూమారం మొదలైంది. ఈ బర్తడే వేడుకల్లో తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ వివిధ డివిజన్ల నాయకులు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి ప్రజా దర్బార్ జూన్ 19**

కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు కల్వకుర్తి 10 వ వార్డు ఎన్జీవో కాలనీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశానుసారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి కాలనీవాసుల ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తదుపరి వడ్డెర బస్తీలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపు కున్నారు. కాలనీవాసుల సమక్షంలో వడ్డెర బస్తి పేరును రాజీవ్ నగర్ గా మార్చాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, నాయకులు భువనగిరి శివప్రసాద్, నానీ యాదవ్, పుస్తకాల రాహుల్, జమ్ముల శ్రీకాంత్, రామకృష్ణ, రేష్మ,ఝున్సీ తదితరులు పాల్గొన్నారు.



# పేదోడి సొంతింటి కల నెరవేరే వేళా

**అర్హులైన వారందరూ ఇంటిని నిర్మించుకోవాలి**

**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రజాదర్బార్)**

పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు.గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ పట్టణం మరియు మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా వికారాబాద్ పట్టణానికి చెందిన 359 మంది మరియు వికారాబాద్ మండలానికి చెందిన 254 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధి దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని సభాపతి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు. అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్దిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బేస్మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏడాది నాలుగు లక్షల యాబై వేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో 22 వేల 500 కోట్లను కేటాయించడం జరిగిందని, విడతల వారిగా రాష్ట్రంలోని పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని ఆయన తెలిపారు. స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని , మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగుంటే అందరికి ఒకేసారి ఇచ్చేవాళ్ళం. కానీ గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులకు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుందని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. పేదలు తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషర్ షాపుల ద్వారా అందిస్తున్నట్లు సభాపతి తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలలో సన్న బియ్యంతో అన్నం తింటున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అధికంగా నిధులను కేటాయిస్తుందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన గత 18 నెలల లోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్ టి సి బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వారు రాష్ట్రంలో యాబై లక్షల పేదల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కరంటు సరఫరా అవుతున్నదని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలోని మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదని ప్రభుత్వ ఉద్యోగులు పేదలకు సేవాభావంతో పనిచేయాలని సభాపతి సూచించారు. డ్యూటీ మైండెడ్ కాకుండా పేదల కష్టాలు తొలగించాలనే దృక్పథంతో ఎల్లప్పుడూ అందుబాటులో అధికారులు ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని ఆయన చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. నిన్నటి వరకు నాలుగు ఎకరాల వరకు రైతులకు అందాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విదంగా తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులకు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో 60 లక్షల నుండి కోటి రూపాయలతో సిసి రోడ్లను వేయించామని సభాపతి తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతగిరిని పర్యాటకంగా వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నదని, ఈ ప్రాజెక్టుతో యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ మహిళా శక్తి మన దుకాణం స్టాల్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ కృష్ణయ్య, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## సరోజ దశ దిన కర్మలకు
## హాజరైన బి ఆర్ ఎస్ నాయకులు



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ జూన్ 19**

సింగరేణి మండలంలోని గేట్ రేలాకాయల పల్లిలో బానోత్ సరోజ దశ దిన కర్మలకు గురువారం హాజరైన సింగరేణి మండల పార్టీ బి ఆర్ ఎస్ నాయకులు. సింగరేణి మండలం గేట్ రేలకలయపల్లి గ్రామం మాజీ సర్పంచ్ బానోత్ సక్రం సతీమణి సరోజా దిశ దినకర్మ లో సింగరేణి మండల మాజీ జడ్పీటీసీ వాంకోడోత్ జగన్ నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ సర్పంచ్ భూక్యా రమణ, మాజీ ఎంపీటీసీ శంకర్, మాజీ సర్పంచ్ భూక్యా సక్రం, దారావత్ వికాస్, గణతి ముత్యాలరావు, గణతి సత్యనారాయణ, రమేష్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## కాంగ్రెస్ యువరాజు
## రాహుల్ జన్మదిన వేడుకలు..!

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్..**

**రోగులకు పాలు పండ్లు పంపిణీ చేసిన యువనేత**



**జూలూరుపాడు (ప్రజాదర్బార్) జూన్ 19 :**

బావి భారత ప్రధాని, భారత నిరంతర శ్రామికుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేంద్ర ప్రతిపక్ష నేత ప్రజల పక్షాన అధికార పక్షాన్ని నిలదీసే ప్రజా సేవకుడు శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జూలూరుపాడు మండలంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్ ఆధ్వర్యంలో రాహు ల్ గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా వారి పేరు మీద జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు. పాలు పంచి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జూలూరుపాడు మండల యూత్ ప్రెసిడెంట్ హరీష్ మాట్లాడుతూ మీ పట్టుదల, ఓపిక ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. మీరు ఇలాంటి స్ఫూర్తిని కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు. మీ నిజాయితీ కలిగిన కృషితో ప్రజలకు సేవ చేస్తూ, మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, విజయాలను సమృద్ధిగా ఇవ్వాలని కోరుకుంటున్నాననీ హరీష్ అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత హామీలను నెరవేర్చా మన్నారు. ఉచిత బస్సు ప్రయాణం 200. యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని, రైతు భరోసా అందిస్తున్నామని. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే మా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మాడుగుల నాగరాజు, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పసుపులేటి పవన్, పనితీ లక్ష్మణ్, షేక్ అఖిల్ మైక్ శీను, మరియు నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్‌ని
## మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ ఇంచార్జి

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూన్,19**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా మను చౌదరి నూతనంగా నియమితులైన సందర్భంగా గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి. మరియు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ హత్య కేసులో నిందితుడికి రిమాండ్

**ఎస్సైని అభినందించిన డీఎస్పీ వెంకటేశ్వరరావు**

**పెద్దమందడి వనపర్తి. జూన్ 19. (ప్రజా దర్బార్)**

పెద్దమందడి మండలంలోని, గట్లఖానాపురం గ్రామంలో, మంగళవారం నాడు జరిగిన అత్యాచారం & హత్య సంఘటనపై, పెద్దమందడి పోలీస్ స్టేషన్ నందు వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు నిందితున్ని రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డిఎస్పి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. సమక్షంలో పోలీస్ సిబ్బంది నేరస్తుని సాకలి కురుమూర్తి ని ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ... గట్లా ఖానాపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ ఇంటివెనికి రేణుక(50) అనే మహిళ, అత్యాచారం & హత్యకు సంబంధించిన నేరాన్ని పరిశీలించుటకు స్థానిక ఎస్సై ఈ.శివ కుమార్ యాదవ్, గ్రామానికి వెళ్లి విచారణలో, పై అధికారులకు సమాచారం ఇవ్వగా, వారు ప్రత్యేక బృందంతో సంఘటన స్థలాన్ని సందర్శించిన డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీ.ఐ రాంబాబు, క్లూస్ టీం మరియు, డాగ్ స్క్వాడ్ సంఘటన స్థలంలో సాక్ష్యాలు సేకరించారు. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు, గ్రామానికి చెందినటువంటి సాకలి కురుమూర్తిని అరెస్టు చేయడం జరిగింది. విచారణలో భాగంగా తానే హత్య చేశాను అని ఒ ప్పు కో వ డ ం తో . . గురువారం రోజు నిందితున్ని విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టి, రిమాండ్ కు తరలించడం జరిగింది. రేణుక హత్యపై దర్యాప్తు చేయగా గ్రామానికి చెందిన చాకలి కురుమూర్తి(42) అనే అనుమానితుని, బుధవారం విచారించగా ముద్దాయి మహిళపై అత్యాచారం & మర్డర్ నేరాన్ని అంగీకరించి నందున, నిందితునిపై క్రైమ్ నెంబర్ 79/25, ఎస్సీ ఎస్టీ ఆక్ట్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు పరిశోధనలో విచారణలో శిక్షణ ఎస్ఐలు, హిమబిందు, దివ్య నరేష్, వేణుగోపాల్, చాకచక్యంగా వ్యవహరించడం పై డీఎస్పీ, సిఐ & ఎస్ఐ ని అభినందించారు. ఈ కేసులు చాకచక్యంగా వ్యవహరించిన పెద్దమందడి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్స్ ఎస్.భూపాల్ యాదవ్, రాకేష్, కానిస్టేబుల్స్ రివార్డుకు అర్హులయ్యారని డీఎస్పీ వెంకటేశ్వరరావు అభినందించారు. అలాగే రివార్డుకు ఎన్నికైన కానిస్టేబుల్స్ వెంటనే జిల్లా ఎస్పీ గారికి సిఫారసు చేయాలని డీఎస్పీ ఆదేశించడం జరిగింది.



## కమ్మర్ గాం గ్రామ పంచాయతీలో
# పర్యటించిన ఎంపిడిఓ ఆల్బర్ట్







**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (20జూన్):**

మండలం లోని కమ్మర్ గాం గ్రామపంచాయతీ నీ గురువారం రోజు ఎంపీడీఓ ఆల్బర్ట్ పర్యటించడం జరిగింది. పర్యటనలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఏవెన్యూ నర్సరీ ను సందర్శించి క్రమం తప్పకుండా నీరు పట్టాలని, వీలైనంత త్వరగా విత్తనాలు నాటాలని నర్సరీ వనసేవక్ ను, ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. తదుపరి స్థానిక అంగన్వాడి సెంటర్ ను సందర్శించి రోజువారీ మెనూ గురించి, సెంటర్ లో పిల్లలకు అందించు ఇతర సేవలు అన్నీ పూర్తి స్థాయిలో అందేలా చూడాలని సిబ్బందికి చెప్పడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధి దారులతో మాట్లాడి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనీ, నిర్మాణ సామగ్రి ఉమ్మడి గా కొనుగోలు చేయడం లాంటి విధానాలు అవలంబించాలని లబ్ధిదారుల కు సూచించడంతో పాటు పర్యటనలో భాగంగా పంచాయతీ తనిఖీ నిర్వహించి రిజిస్టర్ల నిర్వహణ, రోడ్లు డ్రెయిన్లు పరిశీలించారు. అదే విధంగా పారిశుద్ధ్య పనులు, నీటి సరఫరా పైన సమీక్షించారు. పర్యటన అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి కలెక్టర్ చెప్పిన అన్ని అంశాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని, రాబోవు వణమహోత్సవానికి ఏర్పాట్లు చేసుకోవాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# కత్తితో ప్రజలను భయపెట్టిన వ్యక్తి అరెస్ట్



**ప్రజాధర్బార్(వరంగల్ క్రైమ్) జూన్ 19:**

మాటేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే బుధవారం (మే 18, 2025) రాత్రి సుమారు 11:50 గంటల ప్రాంతంలో రామన్నపేటలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సోషల్ మీడియాలో ఒక వీడియో అందింది. ఆ వీడియోలో రఘునాథ్ కాలనీకి చెందిన తగురం సుజిత్ (తండ్రి:స్వామి) అనే వ్యక్తి మద్యం సేవించి చేతిలో కత్తి పట్టుకొని ప్రజలను భయపెడుతున్నట్లు ఉంది.

ఈ సమాచారం అందిన పది నిమిషాల్లోనే పెట్రోలింగ్ సిబ్బంది నరేష్, ఎస్సై శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని సుజిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతని ఇంట్లో దాచి ఉంచిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం కేసు నమోదు చేసి సుజిత్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**ఘటనకు గల కారణాలు:**

పోలీసుల విచారణలో సుజిత్ మద్యం సేవించి ఉండగా అతని తల్లి మందలించడంతో ఆవేశంతో కత్తి తీసుకొని ఆత్మహత్య చేసుకుంటానని బయటకు వచ్చాడని తెలిసింది. దీనితో భయపడిన ప్రజలు వెంటనే వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో పోలీసులకు చేరగానే వారు తక్షణమే స్పందించి నిందితుడిని అరెస్టు చేశారు. ప్రజలకు

**మాటేవాడ ఇన్‌స్పెక్టర్ టి. గోపి విజ్ఞప్తి:**

ఈ సంఘటనపై మాటేవాడ ఇన్‌స్పెక్టర్ టి. గోపి స్పందిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలు ఎవరూ భయాందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు.

“మీరు ఎక్కడైనా భయాందోళన కలిగించే సంఘటనలను చూస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. వీడియోలు లేదా ఫోటోల ద్వారా కూడా మాకు తెలియజేయవచ్చు.

అత్యవసరమైతే డయల్ 100కు కాల్ చేయండి. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. మేము మీ సేవకులం, మీ రక్షకులం” అని ఇన్‌స్పెక్టర్ గోపి పునరుద్ఘాటించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులుగా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక

**జిల్లా కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న**

**రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య**

**జనగామ, జూన్19(ప్రజాదర్బార్):**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక అయినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని గాయత్రి గార్డెన్స్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా ద్వితీయ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి మామిడి సోమయ్య హాజరై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ జిల్లా కమిటీ లో జిల్లా కార్యదర్శి చింతకింద కృష్ణమూర్తి, కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ, గంగారబోయిన జానకిరాములు,నాసాగోని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాగిర్తి నరేష్,బాలయ్య, వేముల నర్సింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా వల్లాల జగన్,నరాబోయిన గోపాల్, ఎనమల్ల సత్యనారాయణ,జాతీయ కౌన్సిల్ సబ్యులుగా గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి పులిపల్లుల ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్,విజయ్ కుమార్,కరీంనగర్ కార్యదర్శి బాబురావు జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.



### ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ కింద కేటాయించే స్థలాన్ని

# అన్ని వసతులతో వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, నేటిపారుదల శాఖ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సంబంధిత అధికారులతో సమావేశం**

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)


ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ కింద కేటాయించే స్థలాన్ని అన్ని వసతులతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు.



గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండాపూర్, తుమ్మలకుంట తండా, రేగడి పట్టి తండా, చిన్న గుట్ట తండా, శ్యామగడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇల్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికీ పునరావాసం కింద 300 గజాల స్థలం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధితా అధికారులను ఆదేశించారు. అక్కడ నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ స్కూల్, అంగన్వాడి కేంద్రం, ఫంక్షన్ హాల్ వంటి ఇతర మౌలిక సదుపాయాలను త్వరిత గతన పూర్తయ్యేలా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ (ఎల్.ఏ) (భూ సేకరణ) మధుసూదన్ నాయక్, ఆర్డిఓ నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే ల్యాండ్ రికార్డ్స్, నిజాయితీ రాజ్ శాఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



యాదాద్రి(తుర్కపల్లి)జూన్ 19(ప్రజాదర్బార్)

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల మంజూరి ఉత్తర్వుల పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సభ అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా 227 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాటల మాంత్రికుడు గత సీఎం కేసీఆర్ వాసాలమర్రిని దత్తత తీసుకొని ఆగం చేశారని అన్నారు. ఈనెల ఆరవ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆలేరు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకురావడంతో గత ప్రభుత్వంలో మాజీ సీఎం వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆగం చేశారని, ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరడంతో గ్రామంలో ఉన్న లబ్ధిదారులందరికీ, పేదవారికి చిరకాల కోరిక తీర్చడానికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి కల నెరవేర్చడం జరిగిందని అన్నారు. ఎంతమంది అర్హులున్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని అన్నారు. ఆనాటి సీఎం మోసం చేసిన విషయం అందరికీ తెలుసని, వాసాలమర్రి దత్తత తీసుకొని గ్రామాన్ని రోల్ మోడల్ గా చేస్తానని, అదేవిధంగా రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేస్తానని అన్నారని, గ్రామాన్ని అభివృద్ధి చేయనోడు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మను చూపించి ఓట్లు వేయించుకొని పేదవాడి కలను బొమ్మలకే పరిమితం చేశారని అన్నారు. చివరికి ఒక చిన్న గ్రామానికి కూడా ఒక ఇల్లు కట్టించలేక పోయాడని అన్నారు 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం, 500 కే సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకం, పేదవాడికి సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదింటి విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, 200 శాతం కాస్మటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. తెలంగాణ లో 22,500 కోట్ల తో మొదటి విడత నిధులను మంజూరు చేసి 20 లక్షల ఇళ్లను కట్టడమే లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



400 నుండి 600 చదరపు గజాల్లో నిర్మించుకోవాలని, నాలుగు విడతల్లో ఐదు లక్షల రూపాయలను అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న పేదోడి ఇంటికలను సహకారం చేయాలని ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక్క పేదవాడికి ఒక్క ఇల్లు నిర్మించలేదని, ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు తెలియడంతో పాటు శవాల మీద పేలాలు ఏరుకునే రాజకీయం చేశారని అన్నారు. వాసాలమర్రిలో ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామాన్ని కేసీఆర్ బంగారు వాసాలమర్రిగా చేస్తానని బంగాళాఖాతంలో పడేశారని అన్నారు. మూఢనమ్మకాల పిచ్చోడు చేసిన పనికి గ్రామమంతా బలైపోయిందని అన్నారు. గ్రామంలో అభివృద్ధి తో పాటు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉత్తర్వుల పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని, నాలుగు నెలల్లో ఇండ్లను పూర్తి చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల మందికి ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుందని, అందులో 3500 ఇండ్లను ఆలేరు నియోజకవర్గం కేటాయించడం జరిగిందని అన్నారు. వాసాలమర్రి గ్రామానికి 227 ఇండ్లను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను అందరిని గత ముఖ్యమంత్రి ఆగం చేశాడని గ్రామంలో స్కూలు, ఇండ్లను కూలగొట్టి ఫామ్ హౌస్కే పరిమితమైనాడని అన్నారు. యాదగిరిగుట్ట లో రోడ్డు బాధితులకు, ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఉపాధి కల్పించలేకపోయారని, గత ప్రభుత్వంలో వాసాల మరిలో 450 ఏళ్లకు పత్రాలు ఇచ్చారు కానీ ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులు తెస్తే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

**కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులకు ఇండ్లు**

**కుమ్మక్కైన అధికారులు అధికార పార్టీ నాయకులు**

**నిరుపేదల ఇండ్లు అమ్ముకున్న వైనం**

తాండూర్ జూన్ 19 ( ప్రజాదర్బార్)

తాండూర్ మండలం ఇస్టంపేట ఏజెన్సీ గ్రామపంచాయతీలో గిరిజనులకు కాకుండా ఇతరులకు ఎక్కువగా ఇండ్లు మంజూరు చేశారని గిరిజనులకు అన్యాయం జరిగిందని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నాయకులు అధికారులు కుమ్మక్కై అర్హత ఉన్న వారి కాకుండా ఇతరులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని బిజెపి బూత్ అధ్యక్షులు ఏమర్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ మాట్లాడుతూ కిష్టంపేట



ఏజెన్సీ గ్రామంలో కేవలం ఏడుగురికి మాత్రమే ఇండ్లు ఇవ్వడం చాలా బాధాకరమని కాంగ్రెస్ నాయకులు అధికారులు కుమ్మక్కై ఇతర కులాల వారికి ఆర్థికంగా స్థిరపడిన వారికి డబ్బులు తీసుకొని ఇండ్లు మంజూరు చేశారని ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యుల పేర్ల పై ఇండ్లు తీసుకోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కిష్టంపేట ఏజెన్సీ గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని డబ్బులు డిమాండ్ గా తీసుకున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమర్ల ప్రదీప్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి, సిద్ధం మల్లేష్, కోమండ్ల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, ధర్మరాజుల రమేష్, చల్లూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి పేదవాడిని

# ఆదుకోవాలనేదే ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**



నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 19 ( ప్రజా దర్బార్ ):

ప్రతి పేదవాడిని ఆదుకోవాలానేదే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నర్వ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్వ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నిన్నటి నర్వ 18 నెలలలో రూపురేఖలు మార్చి అభివృద్ధి చేశామని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మూడు కోట్లు ఇందిరమ్మ క్యాంటీన్, అంబులెన్స్ ఇచ్చామని తెలిపారు. నర్వ మండలంలో 5.25 ఎకరాలలో ఇంటర్మీడియట్ కాలేజీ. మరియు క్రీడా గ్రౌండ్ తయారవుతుందన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు ఇస్తామని మంత్రి తెలిపారు. ఇప్పటికే రుణమాఫీ చేశామని, పెన్షన్లు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు



ఇల్లు కట్టుకోవాలని ఇది మంచి అవకాశం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని, ఇప్పటికే చాలా మంది నిరుద్యుగులకు ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. మహిళలకు ప్రయాణించడానికై బస్సులలో ఉచిత ప్రయానించుటకు మహా లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.మహిళలకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మండలాన్ని ఇంకా అభివృద్ధి చేస్తానని ఐదు సంవత్సరాల లో 150 కోట్లు ఇచ్చి నర్వను అగ్రగామిగా నిలబెడతామన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ కాపిలను అందజేశారు. నర్వ మండలం139, మరికల్ మండలానికి 33 మంది లబ్ధిదారులకు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి అందజేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి, పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఇండ్లు లేని వారిని గుర్తించి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల రూపాయలు విడతల వారి కి ఇస్తున్నామని ఏ ప్రభుత్వం ఇవ్వలేని విధంగా రాష్ట్రంలో ఇంటి నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. నాలుగు విడతలలో రూ .5 లక్షలు ఇస్తున్నట్లు త్వరగా ఇంటి నిర్మాణాలు ప్రారంభించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి. సిఈఓ శైలేష్, పిడి హౌసింగ్,శంకర్, డి.ఈ. హరికృష్ణ, తహసీల్దార్ మల్లారెడ్డి, రాంకోటి,, చెన్నయ్య సాగర్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంపీడీవోలు టి. శ్రీనివాస్, కొండన్న,నంగి దేవేందర్ రెడ్డి, పోలీస్ చంద్ర శేఖర్ రెడ్డి, పోలీస్ జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు వేలం పాట

**ఎస్పీ డాక్టర్ శబరీష్ పి**

ములుగు, జూన్ 19(ప్రజాదర్బార్):

ములుగు జిల్లాపోలీస్ పరిధి లో (63) వదిలివేయబడిన/గుర్తుతెలియని వివిధ రకాలైన వాహనాలకు ములుగు పోలీసులు స్వాదీనం చేసుకున్న, వదిలేయబడిన/గుర్తు తెలియని వాహనాలను, జిల్లా కలెక్టర్ ప్రకటన ఉత్తర్వులు (పి ఆర్ ఓ జి ఎస్. నం. బి 2/451/2025 తేదీ: 16.06.2025, కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్, ములుగు) ద్వారా వేలం వేయుటకు ప్రకటన జారీ చేయడమైనది. అందువల్ల ఈ విషయములో ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అలాంటి వారు సరైన ధృవ పత్రాలతో (06) నెలల గడువులోగా బి. సదానందం, అడిషనల్ ఎస్పీ (ఏఆర్)-ములుగు, వి. శంకర్ ఇన్స్పెక్టర్-ఎస్బి ములుగు, బి. రమేష్ ఇన్స్పెక్టర్-సీసీఎస్ ములుగు, ఆర్ స్వామి ఆర్ ఐ - అడ్మిన్ ములుగు, జె. సంతోష్ ఆర్ఐ - ఎంటిఒ ములుగు లను సంప్రదించి వారి ద్వారా జిల్లా ఎస్పీకి దరఖాస్తు చేసుకోగలరనీ, లేనట్లయితే అట్టి వాహనాలను వేలం వేయడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు.



# 450 గ్రాముల గంజాయి పట్టివేత

## 5.450 లీటర్ల గోవా మద్యం స్వాధీనం

**మునిపల్లి,జూన్19,(ప్రజాదర్బార్)**

జిల్లా అసిస్టెంట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి మన్నెన్న ఆదేశాల మేరకు గురువారం నాడు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలసి కంకోల్ టోల్ ప్లాజా



దగ్గర వాహన తనిఖీ లు నిర్వహించారు. వాహన తనిఖీలు లో భాగంగా ఇంద్రేశం ,పటాన్ చెరు కు చెందిన కంచె రాకేష్ అక్రమంగా ఎండు గంజాయి స్కూటీ పై సరఫరా చేస్తున్న వ్యక్తిని అదుపు లోకి తీసుకుని, అతని వద్ద నుండి (450) గ్రాముల ఎండు గంజాయిని, ఒక స్కూటీ, (01) మొబైల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకుని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ కి తరలించారు . అదేవిందంగా గోవా నుండి వచ్చే వాహనాలను తనికీ చేస్తుండంగా వివిధ బ్రాండ్ లకి సంబంధించిన (5.450) లీటర్స్ సుంకం చెల్లించని మద్యం ను స్వాధీనపరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం ఎక్సైజ్ స్టేషన్ సంగారెడ్డికి తరలిచారు. ఈ తనిఖీల్లో డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ స్టేషన్ సీఐ శంకర్,ఎస్సైలు హనుమంతు, సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి కోసం సాంకేతిక బోధన

## చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

## కంప్యూటర్ ల్యాబ్ ఆవిష్కరణ

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 19(ప్రజాదర్బార్):**

జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి లోని పిఎం శ్రీ మోడల్ స్కూల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ



సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పాఠశాలలో కొత్తగా కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు త్వరగతిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో



అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ములుగు లాంటి గిరిజన ప్రాంతంలోని విద్యార్దులు చదువులో బాగా రానిస్తూనే పాఠశాల స్థాయి నుండే సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకొని, అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాల విద్యార్దులకు ధీటుగా ఉన్నత స్థానంలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో ఇన్ఫోసిస్ సంస్థ చే కంప్యూటర్లను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలన్నారు.విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. బండారుపల్లి మోడల్ పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 10 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జయదేవ్, కో ఆర్డినేటర్ అర్షం రాజు, సాంబయ్య, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## దేశం గర్వించే నాయకుడు రాహులు గాంధీ

## మంత్రి సీతక్క

## గట్టమ్మ వద్ద పూజలు నిర్వహించిన మంత్రి

## గట్టమ్మ నుండి ఇంచెర్ల వరకు బైక్ ర్యాలీ

**ములుగు, జూన్ 19(ప్రజాదర్బార్):**

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు భావి భారత ప్రధాని ప్రస్తుత ఎంపి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ



సీతక్క హాజరైనారు. ముందుగా ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేకం పూజలు నిర్వహించి అనంతరం సుమారు 3 వేల బైక్ లతో ర్యాలీ గా ఇంచర్ల ఎం ఆర్ గార్డెన్ వరకు చేరుకున్న తర్వాత కార్యకర్తలు నడుమ రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ దేశం కోసం ప్రాణం ఇచ్చిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని భారత దేశ ప్రజలను ఏకం చెయ్యడం కోసం భారత్ జోడో యాత్ర రాహులు గాంధీ పాదయాత్ర చెయ్యడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సూర్య గారు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జి సామ రామ్మోహన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి రాష్ట్ర ఇంచార్జి యూత్ కాంగ్రెస్ జలీల్ నేత కైలాష్ నేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాం రెడ్డి తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కఠోర శిక్షణతో ఏదైనా సాధించవచ్చు

## తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలి

## కంపెనీల రాకతో

## అభివృద్ధిపథంలో ములుగు జిల్లా

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్ 19(ప్రజాదర్బార్):**

జిల్లాలో యువతి, యువకులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలని, యువత కుటుంబాలకు భారం కాకుండా తల్లిదండ్రులకు భరోసాగా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన 100 మంది నిరుద్యోగులలో పలు కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైన 51 మంది యువతకు నియామక పత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచందర్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల ద్వారా శిక్షణ పొంది ప్రతిభ పెంపొందించుకుంటే సాధించనది ఏమీ



లేదని అన్నారు.ఎక్కువ వేతనం రావడం లేదని నిరాశ చెందకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను చేస్తూనే ఎక్కువ వేతనం వచ్చే ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పలు కంపెనీలను కాపాడుకుంటూనే ఇతర కంపెనీలు రావడానికి ప్రయత్నించాలని, కంపెనీలు రాకతో ములుగు నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతిభ పెంపొందించుకోవడానికి టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికీ శిక్షణ పొందిన వంద మందిలో 51 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందారని అన్నారు. టాస్క్ సెంటర్ ఆవరణంలో శ్రీయ ఇన్ఫోసియస్ కంపెనీ ఏర్పాట్లు చేసి అందులో ముగ్గురికి ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగింది. నేడు యువత నిరక్షరాస్యత నుండి అక్షరాస్యతకు ఎదిగి ఉద్యోగ అవకాశాలు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 40 కంపెనీలకు చెందిన యజమానులు ములుగు జిల్లాలో పర్యటించారని, 10 గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. 16 కంపెనీలు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఒక శక్తి లాగా పనిచేస్తూ ఇప్పటికే పలు కంపెనీలు రావడానికి కృషి చేయడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించబోతున్నారని, కంపెనీలు ఎదగడానికి ఉద్యోగులు కృషి చేస్తే వేతనాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సిన్హా - టాస్క్ సిఇఒ ప్రదీప్ రెడ్డి - టాస్క్ ప్లేస్మెంట్ డైరెక్టర్ సేవ్న రెడ్డి - టాస్క్ రీజినల్ సెంటర్స్ హెడ్ సుధీర్ - టాస్క్ క్లస్టర్ మేనేజర్ రవి - సిఇఒ, శ్రీయా ఇన్ఫోటెక్ వినోద్ - సిఎస్ఆర్ ఇన్ఛార్జి బాలా - కాగ్నిజెంట్ సిఎస్ఆర్ బృందం, డొమైన్: ఐటి, ఐటిఇఎస్, ఫార్మా, బ్యాంకింగ్, మార్కెటింగ్, అమ్మకాలు, వ్యవసాయం, ఫైనాన్స్ మరియు నాన్ బ్యాంకింగ్, కంపెనీలకు చెందిన యాజమాన్యాలు టాస్క్ రీజినల్ సెంటర్ లో శిక్షణ పొందిన 100 మంది యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యపై వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

## సీసీ కుంట మండలం అమ్మాపూర్

## రెవెన్యూ సదస్సును సందర్శించిన కలెక్టర్



**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

భూ సమస్యపై వచ్చిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి వీలైనంత తొందరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని సీసీ కుంట మండలం అమ్మాపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఏ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ గ్రామంలో రైతులు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ భూమి తదితర పూర్తి వివరాలతో గ్రామ ప్రొఫైల్ తయారు చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్లన్న, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సీసీ కొంత మండలం ఉంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఇండియాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి విద్యా ప్రమాణాలు పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న సంసిద్ధత కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. 4,5 వ తరగతి విద్యార్థిని విద్యార్థులచే తెలుగు,ఇంగ్లీష్ పాఠ్యాంశాలు చదివించారు. నోట్స్ బుక్ లో సంసిద్ధతను భాగంగా రాసినవి పరిశీలించారు. విద్యార్థులను ఇంగ్లీష్ స్పెల్లింగ్ లు అడిగారు. గణిత ఎక్కాలు కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం 7,9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. 10 వ తరగతి లో పాఠ్యాంశాలు, బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో ఎన్ని మార్కులు సాధించాలని అనుకున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు కష్టమైన సబ్జెక్టులపై దృష్టి సారించి బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని, ఉన్నత శిఖరాలు అందుకోవాలని, జీవితంలో చక్కగా స్థిరపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఏ.ఐ కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు. స్లాబ్, గోడలు పూర్తయిన నాలుగు తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. మళ్లీ 15 రోజుల తర్వాత వస్తామని విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎం.ఈ.ఓ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com